# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 494 ఎడిటర్ : డాక్టర్. ప్రకాష్ జాదవ్, సబ్ ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, మంగళవారం.21.10.2025 పేజీలు :6 వెల : రూ.4






నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# విశాఖ రూపురేఖలు మారిపోతాయి : గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్

నివాస్ న్యూస్ ప్రతినిధి

అమరావతి, గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో విశాఖ రూపురేఖలు మారిపోతాయని ఆ సంస్థ సీఈవో సుందర్ పిచాయ్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఏఐలో అమెరికా తర్వాత అతి భారీ పెట్టుబడి సాగరతీర నగరమైన విశాఖలోనే పెడుతున్నామని స్పష్టం చేశారు. విశాఖలో గూగుల్ పెట్టుబడిపై ఆయన స్పందించారు.

సిలికాన్‌వ్యాలీ వేదికగా చర్చ: అమెరికాకు చెందిన ప్రముఖ కస్టమర్ రిలేషన్‌షిప్ మేనేజ్‌మెంట్ వేదిక సేల్స్‌ఫోర్స్ సంస్థ సీఈవో మార్క్ బేనిఆఫ్ అమెరికాలోని సిలికాన్‌వ్యాలీలో ఇటీవల నిర్వహించిన 'డ్రీమ్‌ఫోర్స్-2025' చర్చావేదికలో గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ పాల్గొన్నారు.

మార్క్ బేనిఆఫ్ దక్షిణ భారతదేశం, అక్కడి ప్రజల విలువలు, ఆహారపు అలవాట్లను ప్రశంసించారు. ఇండియాలో తనకిష్టమైన ప్రాంతం దక్షిణాదిలోనే ఉందన్న ఆయన, మసాలా దోశ తనకెంతో ఇష్టమన్నారు. దక్షిణ భారతదేశంలో విలువలు, మాతృస్వామ్యానికి ప్రాధాన్యం ఇస్తారని తెలిపారు. మహిళలు ఇంటి యజమానులుగా, మార్గదర్శకులుగా ఉంటారు. త్రివేంద్రంలో తాను కలిసిన ఓ మహిళా గురువు తమపై ఎంతో ప్రభావం చూపారు అని బేనిఆఫ్ అన్నారు.

దీనికి సుందర్ పిచాయ్ స్పందిస్తూ "దక్షిణ భారతదేశం గురించి ప్రస్తావించారు కాబట్టి ఒక విషయం గుర్తు చేస్తున్నాను. గత ఆదివారం రాత్రి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఫోన్ చేసినప్పుడు దక్షిణాదిలో ఎదుగుతున్న అందమైన సాగరతీర నగరం విశాఖపట్నం గురించి చెప్పాను. అక్కడ అమెరికా తర్వాత అతి పెద్ద ఏఐ పెట్టుబడులు పెడుతున్నాం" అని చెప్పారు.

15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో 1 గిగావాట్‌కి మించిన డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం. 80 శాతానికి పైగా శుద్ధ ఇంధనం వాడతాం. విశాఖ నుంచి సబ్‌సీ కేబుల్స్ వెళ్తాయి. ఆ ప్రాంతం మొత్తం రూపురేఖలు మార్చేంత పెట్టుబడి పెడుతున్నామని ప్రధానికి తెలిపాను. దేశాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రధానమంత్రి దృష్టికి ఈ విషయాలన్నీ తీసుకెళ్లాను." – సుందర్ పిచాయ్, గూగుల్ సీఈవో

రోటరీ ఫోన్ నుంచి ఏఐ దశాబ్దం వరకు – నా ప్రయాణం: "నేను ప్రతి సాంకేతికతను అందుకోవడానికి సుదీర్ఘకాలం వేచిచూడాల్సి వచ్చింది. రోటరీ ఫోన్లను అప్పట్లో ప్రభుత్వం తయారుచేసేది. అందుకోసం చాంతాడంత వెయిటింగ్ లిస్ట్ ఉండేది. ఐదేళ్లు వేచిచూశాక మా ఇంటికి ఆ ఫోన్ వచ్చింది. ఇరుగుపొరుగువారు మా ఇంటికొచ్చి వాళ్ల బంధువులకు ఫోన్ చేసుకొనేవారు" అని నాటి విషయాలను గుర్తుచేసుకున్నారు.

అదే విధంగా సుందర్ పిచాయ్ మాట్లాడుతూ, "ఆ ఫోన్ రావడంతో దానిచుట్టూ ఒక సమాజం తయారైంది. సాంకేతికత మన జీవితంలో మార్పు తేవగలదని అప్పుడే అర్థమైంది. సుదీర్ఘకాలం తర్వాత కంప్యూటర్ అందుబాటులోకి వచ్చింది. తొలినాళ్లలో వారానికి ఒక గంట మాత్రమే ఉపయోగించేవాళ్లం. కానీ స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో వర్క్‌స్టేషన్లు చూసినప్పుడు మొత్తం ప్రపంచం అక్కడే ఉన్నట్లు అనిపించింది. దాంతో ప్రజలకు సాంకేతికతను అందుబాటులోకి తేవాలన్న భావన బలంగా ఏర్పడింది." అన్నారు.

భౌతికశాస్త్రం నుంచి గూగుల్ దాకా: "నాకు భౌతికశాస్త్రంపై ఆసక్తి. సెమీకండక్టర్స్, కంప్యూటర్స్‌పై చాలా ఇష్టం ఉండేది. ఎదిగే వయసులో సిలికాన్ వ్యాలీలో ఇసుకను సెమీకండక్టర్‌గా మారుస్తారని విని ఆశ్చర్యమేసేది. సిలికాన్ వ్యాలీలో ఉండాలన్న కోరికతో ఐఐటీలో చదువు పూర్తయ్యాక స్టాన్‌ఫర్డ్‌లో చేరాను. 2000-01లో తొలిసారి గూగుల్ ఉపయోగించడం మొదలుపెట్టినప్పుడు ప్రపంచానికి సమాచారాన్ని అందించగలిగేది ఇదే అని నమ్మాను.

అందుకే 2004లో గూగుల్‌లో చేరాను. 'మేక్ ఇన్ఫర్మేషన్ యూనివర్సల్లీ యాక్సెసబుల్ అండ్ యూజ్‌ఫుల్' అన్న గూగుల్ నినాదం నన్ను బాగా ఆకర్షించింది. ఇప్పుడు ఏఐ ఆ నినాదానికి తుది రూపం. నువ్వు ఎక్కడి నుంచి వచ్చినా సాంకేతికత నీకు ఊతమిస్తుంది. ఒక్కమాటలో చెప్పాలంటే గొప్ప సమానత్వాన్ని తీసుకొస్తోంది." అని సుందర్ పిచాయ్ తెలిపారు.

2 డాలర్ల కాల్ నుంచి గూగుల్ బీమ్ వరకూ: సుందర్ పిచాయ్ మాట్లాడుతూ, "నేను అమెరికా వచ్చినప్పుడు ఇంటికి ఫోన్ చేయాలంటే 2 డాలర్ల 30 సెంట్లు ఖర్చయ్యేది. అది ఖరీదు కావడంతో ఉ



త్తరాలు రాసేవాళ్లం. ఇప్పుడు సాంకేతికత వల్ల తల్లిదండ్రులతో రోజూ మాట్లాడగలుగుతున్నాం. మేం 'గూగుల్ బీమ్'పై పనిచేస్తున్నాం. దాని ద్వారా ఇద్దరు వ్యక్తులు దూరంగా మాట్లాడుకున్నా భౌతికంగా ఒకేచోట ఉన్నట్లు అనిపిస్తుంది." అని పేర్కొన్నారు.

అమెరికా అవకాశాల గని – కష్టపడితే ఏదైనా సాధ్యం: అమెరికాలో ఉండే అవకాశాలపై సుందర్ పిచాయ్ మాట్లాడారు. "అమెరికా అవకాశాల గని. కానీ కొద్దిమంది మాత్రమే దాన్ని పూర్తిగా అర్థం చేసుకుంటారు. ఇక్కడ కలలను సాకారం చేసుకోవాలంటే కష్టపడాలి. కష్టపడి పనిచేస్తే ఏదైనా సాధ్యమే." అని స్పష్టం చేశారు.

సాంకేతికత నిరంతరం పురోగమిస్తోందన్న సుందర్ పిచాయ్, మనం దాన్ని అక్కున చేర్చుకుంటే అద్భుతమైన ప్రయోజనాలు ఉంటాయని అన్నారు. "2026 మరింత ఉద్విగ్నంగా ఉంటుంది. రాబోయే పదేళ్లలో మనం డిజిటల్ సూపర్ ఇంటెలిజెన్స్ దశకు చేరుకుంటాం. క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రధాన భూమికలోకి వస్తుంది. వాణిజ్యపరంగా క్వాంటమ్ కంప్యూటర్స్‌ను త్వరలో అందుబాటులోకి తెస్తాం." అని తెలిపారు.

ఏఐ దశాబ్దం మొదలైంది: "గూగుల్‌లో 2017లో తొలిసారి ఏఐ ఆధారిత డేటా సెంటర్ల గురించి చర్చించాం. ఇప్పుడు రాబోయేది ఏఐ దశాబ్దం. అందుకే ఏఐని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. దీనికోసం సొంత చిప్స్ తయారుచేశాం. గూగుల్ రీసెర్చ్, గూగుల్ బ్రెయిన్, గూగుల్ డీప్‌మైండ్ పేరుతో ప్రపంచస్థాయి పరిశోధన బృందాలను ఏర్పాటు చేశాం. జెమినై ప్రారంభించాం. ఈ ఏడాదిలోనే జెమినై 3.0 విడుదల చేస్తాం." అని సుందర్ పిచాయ్ వ్యాఖ్యానించారు.గూగుల్ బ్రౌజర్ నుంచి జెమినై దాకా ప్రయాణం: "తాను గూగుల్‌లో చేరినప్పుడు ఎరిక్ సీఈఓగా ఉండేవారు. 2006లో బ్రౌజర్ రూపొందిస్తున్నప్పుడు మీకేమైనా పిచ్చా? అని ఆయన నన్ను అడిగారు. మనం ఉన్నది బ్రౌజర్ రూపొందించడానికా? అని ఆయన తనను నిలదీశారు. కానీ రూపొందించి చూపించాక ఆయన పూర్తి మద్దతు ఇచ్చారు". అని అన్నారు. అదే విధంగా తన తల్లి విపరీతంగా చదివేదన్న సుందర్ పిచాయ్, ఆర్థిక పరిస్థితుల కారణంగా హైస్కూల్‌కు మించి వెళ్లలేకపోయిందన్నారు. ఆమె వల్లే తనకు పుస్తకపఠనంపై ప్రేమ పుట్టిందన్నారు. దాంతోనే తనకు జ్ఞానం అబ్బిందని గుర్తు చేసుకున్నారు.






# నారాయణపేట జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు జిల్లా ఎస్పీ. నవీత్ ఐపీఎస్.

నివాస్ న్యూస్ ప్రతినిధి .

నారాయణపేట జిల్లా పోలీస్ సమగ్ర మార్గదర్శకాలు: జిలా ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు: ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ దీపావళి పండుగను సురక్షితంగా, ప్రశాంతంగా మరియు ప్రమాదరహితంగా జరుపుకునేందుకు నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ తరఫున జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రజలకు భద్రతా మార్గదర్శకాలు జారీ చేయబడ్డాయి. అగ్నిప్రమాదాలు, గాయాలు మరియు శబ్ద కాలుష్యాన్ని నివారించడానికి బాధ్యతాయుతంగా జరుపుకోవాల్సిన అవసరాన్ని తెలిపారు.




బాణసంచా భద్రతా సూచనలు:

లైసెన్స్ పొందిన విక్రేతల నుండి మాత్రమే కొనుగోలు చేయాలి. బహిరంగ ప్రదేశాలలో మాత్రమే కాల్చాలి, మండే పదార్థాలకు దూరంగా. సింథటిక్ దుస్తులు కాకుండా కాటన్ దుస్తులు ధరించాలి. పిల్లలు పెద్దల పర్యవేక్షణలో మాత్రమే పటాకులు కాల్చాలి. నీరు, ఇసుక లేదా అగ్నిమాపక యంత్రం సిద్ధంగా ఉంచాలి. 'డడ్' క్రాకర్లను తిరిగి వెలిగించరాదు. 15-20 నిమిషాల తరువాత నీటిలో నానబెట్టాలి. ఇళ్లలో, టెర్రస్లపై లేదా మూసివేసిన ప్రదేశాలలో పటాకులు పేల్చరాదు.జంతువులు లేదా మనుషుల వైపు పటాకులు విసరరాదు.

దీపాలు మరియు లైటింగ్ భద్రత:

దియాలు, కొవ్వొత్తులు స్థిరమైన, మండని ఉపరితలాలపై ఉంచాలి. కర్టెన్లు, కాగితపు అలంకరణలు, విద్యుత్ వైర్లకు దూరంగా ఉంచాలి. వెలిగించిన దీపాలను గమనించకుండా వదిలి పెట్టరాదు. నాణ్యత కలిగిన విద్యుత్ లైట్లు మాత్రమే ఉపయోగించాలి మరియు సాకెట్లను ఓవర్లోడ్ చేయరాదు.

శబ్దం మరియు పర్యావరణ పరిరక్షణ:

సుప్రీంకోర్టు ఆదేశించిన సమయ పరిమితులు పాటించాలి. ఆసుపత్రులు, విద్యాసంస్థల సమీపంలో పటాకులు పేల్చరాదు. గ్రీన్ క్రాకర్లు పర్యావరణహిత పటాకులు వాడటానికి ప్రజలను ప్రోత్సహించారు.

అత్యవసర సంప్రదింపు నంబర్లు:

పి సి ఆర్: 100 ఓర్ 8712670399

ఫైర్ కంట్రోల్ రూమ్: 101

ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ ఈ ఆర్ ఎస్ ఎస్: 112

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ మాట్లాడుతూ

ప్రజల భద్రత మాకు అత్యంత ప్రాధాన్యం. పటాకులను జాగ్రత్తగా ఉపయోగించి, చట్టపరంగా మరియు బాధ్యతాయుతంగా ఈ దీపావళిని జరుపుకోవాలని తెలిపారు. మీ జాగత మీ కుటుంబ సురకకు హామీ."బాధ్యతాయుతంగా ఈ దీపావళిని జరుపుకోవాలని తెలిపారు. మీ జాగ్రత్త – మీ కుటుంబ సురక్షకు హామీ." నారాయణపేట పోలీస్ శాఖ చట్టం, శాంతిభద్రతలను కాపాడుతూ, ప్రజలకు సురక్షితమైన, ఆనందభరితమైన దీపావళి కావాలని ఆకాంక్షిస్తోంది.

# కార్తీకం.పుణ్యమాసం బిజ్వార్ మహేష్ గౌడ్.

నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా.హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు. నేటి నుంచి నెలరోజుల పాటు శైవ క్షేత్రాలలో కార్తీకమాస ఆధ్యాత్మిక శోభ శివ కేశవులకు ప్రీతిపాత్రమైన కార్తీక పుణ్య మాసం నేటి నుంచి ప్రారంభమవుతుందని శుభాలను అందించేది కార్తీకమాసం అని హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు బిజ్వార్ మహేష్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సూర్యుడు తులా రాశిలో సంచరించే ఈనెల గోరంత చలితో మొదలై కొండంత పుణ్యాన్ని ప్రసాదిస్తుందని కార్తీక మాసం నెల రోజులు పరమ పవిత్రంగా భావించి శివునికి నారాయణనికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తే జన్మ జన్మల పాపాలు తొలగి అఖండ మోక్ష ప్రాప్తి కలుగుతుందని తెలిపారు.అందుకే ఈ నెల0తా ప్రాతః కాలమే నది స్నానం ఆచరించి దేవాలయాలకు వెళ్లి పరమేశ్వరుని, విష్ణుమూర్తిని పూజించి కార్తిక పురాణ శ్రవణంలో భక్తులు పాల్గొంటారని తెలిపారు.శివునికి అత్యంత ప్రీతిపాత్రవైన కార్తీక సోమవారాలలో రోజంతా ఉపవాసం ఉండి సాయంత్రం నక్షత్ర దర్శనం చేసుకుని పేదలకు అన్నదానం చేసి అనంతరం భక్తులు భుజిస్తారన్నారు .కార్తీక మాసంలో ప్రతిరోజు ప్రత్యేకంగా



కార్తీక పౌర్ణమి రోజున ఆలయాల్లో జ్వాలాతోరణం ఏర్పాటు చేస్తారని పేర్కొన్నారు. కార్తీక మాసంలో హరిహరా దుల సన్నిధిలో ఆవు నేతితో గాని, కొబ్బరి నేతితో గాని,అవిసె నేతితో గాని,నువ్వుల నూనెతో గాని,ఆముదం నూనెతో గాని కార్తీకదీపం వెలిగిం చినప్పుడు విశేష పుణ్యఫలం లభిస్తుందని తెలిపారు.అలాగే కార్తీక మాసంలో పెద్ద సాల గ్రామంలో యదోచితంగా పూజించి విష్ణుమూర్తిని ధ్యానించి ఉసిరి చెట్టు నీడన వనభోజనం చేస్తారని తెలిపారు.కార్తీక మాసంలో వేద పండితులు ప్రతిరోజు కార్తీక పురాణం లోని కథలను భక్తులకు అందిస్తారని ఈ కథలలో ఆధ్యాత్మికం, సామాజికం, సంస్కారం,సేవా తర్పణత తదితర అంశాలను ప్రభావితం చేసే విధంగా ఉంటాయని తెలిపారు.







# రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875


# చంద్రునిపై సూర్యుని ప్రభావాన్ని పరిశీలించిన చంద్రయాన్-2

బెంగళూరు : నివాస్ న్యూస్ ప్రతినిధి చంద్రయాన్ -2 తొలిసారిగా చంద్రునిపై సూర్యుని కరోనల్ మాస్ ఎజెక్షన్ (సౌర విస్ఫోటనం- సిఎంఇ) ప్రభావాలను పరిశీలించినట్లు ఇస్రో ప్రకటించింది. చంద్రాస్ అట్మాస్ఫియరిక్ కంపోజిషన్ ఎక్స్‌ప్లోరర్-2 (సిహెచ్‌ఎసిఇ-2) పెలోడ్ ఈ పరిశీలన చేసినట్లు తెలిపింది. సిఎంఇ చంద్రునిపై ప్రభావం చూపినపుడు సిహెచ్‌ఎసిఇ-2 నుండి వచ్చిన పరిశీలనలు పగటిపూట చంద్రునిపై వాతావరణంలోని పీడనంలో పెరుగుదల ఉన్నట్లు ఇస్రో శనివారం ప్రకటించింది. ఈ పరిశీలన నుండి పొందిన మొత్తం సంఖ్య సాంద్రత (యూనిట్ వాల్యూమ్‌కు వాతావరణంలో ఉన్న తటస్థ అణువులు లేదా అణువుల సంఖ్య) పరిమాణ క్రమంలో పెరుగుదలను చూపినట్లు పేర్కొంది. ఈ పెరుగుదల గతంలోని సైద్ధాంతిక నమూనాలకు అనుగుణంగా ఉంది. ఇది అటువంటి ప్రభావాన్ని అంచనా వేసింది. కానీ చంద్రయాన్-2లో ఉన్న సిహెచ్‌ఎసిఇ-2 మొదటిసారి అటువంటి ప్రభావాన్ని గమనించిందని ఇస్రో వెల్లడించింది.

# నయా నరకాసురులకు బుద్ధి చెప్పండి.. పవన్ కల్యాణ్

నివాస్ న్యూస్ ప్రతినిధి

అమరావతి, జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇవాళ (ఆదివారం) తెలుగు ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'దీప కాంతులతో శోభాయమానంగా... సంప్రదాయబద్ధంగా నిర్వహించుకునే పండగ దీపావళి. తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు. మన భారతదేశంలో చేసుకునే ప్రతీ పండగకీ ఒక పరమార్థం ఉంది. మనకు జీవన శైలిని నేర్పుతుంది.

చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని నిర్వహించుకుంటాం. దీపావళి స్ఫూర్తితో నయా నరకాసురులను ప్రజాస్వామ్య యుద్ధంలో ప్రజలందరూ కలసి ఓడించారు. ఈ నరకాసురులు మారీచుల్లాంటివారు. రూపాలు మార్చుకొంటూ- తమను ఓడించారనే అక్కసుతో.. ప్రజల మధ్య విభేదాలు సృష్టించి, అశాంతి రేకెత్తించే కుట్రలకు దిగుతున్నారు.

కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉండి.. ఇలాంటి నయా నరకాసురులకు, వారి అనుచర గణానికి ఎప్పటికప్పుడు గుణపాఠం చెప్పాలి. ఆడపడుచులు సత్యభామ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి. ఈ వేడుకల్లో టపాసులు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు



తీసుకోవాలి. దీపావళిని పర్యావరణహితంగా చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నా' అని పవన్ తన దీపావళి సందేశంలో పేర్కొన్నారు.

# ఎరువుల బాంబు!

నివాస్ న్యూస్ ప్రతినిధి

అమరావతి : దీపావళి వేళ రైతాంగంపై ఎరువుల బాంబు పేలనుందా? తాజా పరిణామాలు చూస్తే ఎరువుల ధరలు మళ్లీ పెరగడం ఖాయంగా కనిపిస్తోంది. కాంప్లెక్స్ ఎరువుల రేట్లు రకాన్ని బట్టి 50 కిలోల బస్తాపై రూ.50 నుంచి 100 అదనంగా కంపెనీలు పెంచుతున్నాయి. ఈ పెరిగిన ధరలు తక్షణం అమల్లోకి వస్తాయి. ప్రభుత్వ విధానాలతో అసలే సాగు ఖర్చులు తడిసి మోపడవుతూ, పండించిన ఏ పంటకూ గిట్టుబాటు ధర కాదు కదా కనీస మద్దతు ధర సైతం రాని దుస్థితిని చవి చూస్తున్న రైతాంగంపై ఎరువుల ధరల బాదుడు మరింత ఆర్థిక భారం మోపుతుంది. రబీ సాగును చేపట్టిన అన్నదాతలపై ఈ బాదుడు దెబ్బ పడనుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఎరువుల తయారీకి ఉపయోగించే ముడి పదార్థాల ధరల్లో నెలకొన్న హెచ్చు తగ్గులు, డాలర్‌తో మన రూపాయి మారకం విలువ అంతకంతకూ క్షీణిస్తున్నందున ఉత్పత్తి వ్యయం పెరిగిందని, అందువల్ల రేట్లు పెంచుతున్నామని దేశంలోని ప్రముఖ కంపెనీలు నిర్ణయానికొచ్చాయి. కేంద్ర ప్రభుత్వం నియంత్రణలో ఉన్న ఇఫ్కో, క్రిభ్‌కో తదితర సంస్థలు సైతం ఎరువుల ధరల పెంపునకు సై అన్నట్లు సమాచారం. పెంచిన ధరల వివరాలను తమ డీలర్లకు తెలియపర్చినట్లు తెలుస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా కంపెనీలు కొత్త ధరల ప్రతిపాదనలను ఇప్పటికే అందజేశాయి.

రాయితీ ఇవ్వనందునే..

యూరియా మినహా ఎన్,పి,కె (నైట్రోజన్, ఫాస్ఫరస్, పొటాషియం) ఎరువులకు పోషకాధారిత సబ్సిడీ (ఎన్‌బిఎస్) పథకాన్ని మోడీ ప్రభుత్వం అమలు చేస్తోంది. ప్రతి ఆర్నెల్లోమారు ఎన్,పి,కె ఎరువులకు సర్కారు ఇచ్చే రాయితీ వాటా ఎంతనో నిర్ణయిస్తుంది. ధరలు పెరిగినప్పుడు రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం రాయితీని పెంచిన పక్షంలో వారికి ధరలు పెరగవు. కానీ ప్రభుత్వం రాయితీని తగ్గించుకునే పనిలో పడింది. పైగా ఎరువుల వాడకాన్ని రైతులతో తగ్గింపజేసి రాయితీ నిధులను తగ్గించుకోవాలని చూస్తోంది. ప్రభుత్వం రాయితీని పెంచేందుకు ఇష్టపడకపోవడంతో కంపెనీలు తమ ఉత్పత్తి వ్యయానికి తగ్గట్టు ధరలు పెంచుకుంటూ పోతున్నాయి. అంతిమంగా రైతులపై అదనపు భారం పడుతోంది.

జిఎస్‌టి ఫలాలన్నారు!

విదేశాల నుంచి దిగుమతి చేసుకునే ఎరువుల తయారీ ముడి పదార్థాలపై ఇంతకుముందు వరకు జిఎస్‌టి 18 శాతం ఉండగా, తాజాగా రెండు శ్లాబులకు




తగ్గించిన దరిమిలా జిఎస్‌టి ఐదు శాతానికి తగ్గింది. జిఎస్‌టిని అంతగా తగ్గించినప్పుడు ఆ మేరకు ఉత్పత్తి వ్యయం తగ్గి రైతులకు ధరలు తగ్గాలి. అందుకు విరుద్ధంగా ఎరువుల ధరలు పెరిగాయి. కంపెనీలు మాత్రం జిఎస్‌టి తగ్గినా అంతకంటే ఎక్కువ అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి పదార్థాల ధరలు హెచ్చుగా ఉన్నాయని వాదిస్తున్నాయి. ఏతావాతా జిఎస్‌టి ఫలాలు కంపెనీలకు తప్ప రైతులకు కాదని తేలిపోయింది.

రబీ సాగుదార్లపై 180 కోట్ల అదనపు భారం

ఆంధ్రప్రదేశ్ రైతాంగం ఏటా ఖరీఫ్, రబీ కలుపుకొని 15 లక్షల టన్నుల కాంప్లెక్స్ ఎరువులను వినియోగిస్తున్నారు. పెరిగిన ధరల వలన ఏడాదికి రూ.250-300 కోట్ల అదనపు భారం వారిపై పడుతుందని అంచనా. పెరిగిన రేట్లు తక్షణం అమల్లోకి వస్తున్నందున ప్రస్తుత రబీ సాగుదార్లపై రూ.180 కోట్ల వరకు అదనంగా భారం పడుతుంది. మోడీ ప్రభుత్వం చేపట్టిన తాజా జిఎస్‌టి సంస్కరణల ఫలాలు ప్రజలకే అందుతున్నాయంటూ రాష్ట్ర వ్యాప్తంగా సభలు, సమావేశాలతో టిడిపి కూటమి ప్రభుత్వం హోరెత్తిస్తూ, దసరా- దీపావళి పండగలను ఒకేసారి చేసుకోవాలంటున్న వేళ రైతులకు ఎరువులతో వారి వీపు విమానం మోత మోగుతోంది.

# ఎదుగూ బొదుగూ లేని కనీస వేతనం

నివాస్ న్యూస్ ప్రతినిధి

న్యూఢిల్లీ : దేశంలోని అత్యధిక జనాభాలో ఆదాయ సంక్షోభం తీవ్రతరం అవుతోంది. ముఖ్యంగా రోజువారీ వేతనాలపై ఆధారపడుతూ జీవితాలను నెట్టుకొస్తున్న వారి పరిస్థితి దుర్భరంగా మారుతోంది. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన కనీస వేతనంలో గత ఏడు సంవత్సరాలుగా ఎలాంటి మార్పులు జరగలేదు. 2017లో కేంద్రం చివరిసారిగా కార్మికుల రోజువారీ కనీస వేతనాన్ని నిర్ణయించింది. పారిశ్రామిక కార్మికుల వినియోగ ధరల సూచీని పరిగణనలోకి తీసుకొని ఈ వేతనాన్ని నిర్ణయిస్తారు. దీనికి కూడా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు కట్టుబడి ఉండాల్సిన అవసరం లేదు. కార్మికుల కనీస వేతనాలను సవరించి నిర్ణయించాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సలహా మాత్రమే ఇస్తుంది. తాను నిర్ణయించిన దాని కంటే తక్కువ స్థాయిలో వేతనాలను సవరించవద్దని కోరుతుంది. అంతకుమించి కేంద్రం చేసేదేమీ ఉండదు.

లేబర్ కోడ్స్ గొప్పలు మాటల్లోనే..

2019 ఆగస్టులో వేతన కోడ్స్‌కు పార్లమెంట్ ఆమోదం లభించింది. కార్మికులు ఎన్నో పోరాటాలతో సాధించుకున్న హక్కులకు సంబంధించిన చట్టాలన్నిటినీ గంపగుత్తుగా కోడ్స్ కిందకు కుదించి తీసుకొచ్చిన వీటిల్లో శ్రమజీవులకు ఎంతో మేలు జరుగుతుందని మోడీ సర్కార్ గొప్పలు చెప్పుకుంది. కానీ ఆ నాలుగు లేబర్ కోడ్స్‌లో ఏ ఒక్కటీ నేటి వరకూ అమలుకు నోచుకోలేదు. పాత చట్టాలను పట్టించుకోవడం లేదు. దీంతో కనీస వేతనం పెంపు వాగ్దానాలు ఎండమావులయ్యాయి. కార్మికుల కనీస వేతనాలను నిర్దిష్ట గడువులో సవరించకపోతే వారి సంక్షేమం ప్రమాదంలో పడుతుంది. వేతన కోడ్స్ మాటలు పక్కన పెట్టి ఇప్పటికే ఉన్న చట్టాల ప్రకారం తక్షణమే కనీస వేతనాలను పెంచాలని నిపుణులు కోరుతున్నారు.



ఎవరి దారి వారిదే: కేంద్రం నిర్ణయించిన కనీస వేతనాలను అనేక రాష్ట్రాలు అమలు చేయడం లేదు. ఎవరికి ఇష్టం వచ్చిన రీతిలో వారు కనీస వేతనాలను నిర్ణయించుకుంటు న్నారు. అవి కేంద్రం నిర్ణయించిన దాని కంటే తక్కువగానే ఉంటున్నాయి. ఉదాహరణకు రాజధాని ఢిల్లీలో నైపుణ్యం కొరవడిన సాధారణ కార్మికులకు రోజుకు రూ.710 వేతనాన్ని ఇస్తుండగా బీహార్‌లో కేవలం రూ.428 మాత్రమే చెల్లిస్తున్నారు. కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో మాత్రం కార్మికులకు కేంద్రం నోటిఫై చేసిన కనీస వేతనం కంటే ఎక్కువగానే లభిస్తోంది. సంఘటిత, అసంఘటిత రంగాల్లో ఉపాధికి సంబంధించి కనీస వేతన నిబంధనలు దేశవ్యాప్తంగా ఒకేలా ఉండేలా చూడడమే వేజ్ కోడ్ ఉద్దేశం.

# ప్రవాస భారతీయుల చెల్లింపులపై పరిమితిని ఉపసంహరించుకోవాలి : సిపిఐ(ఎం) ఎంపి

న్యూఢిల్లీ :నివాస్ న్యూస్ ప్రతినిధి మాల్దీవుల్లోని ప్రవాస భారతీయులకు చెల్లింపుల పరిమితిని ఉపసంహరించుకోవాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ)ని సిపిఐ(ఎం) ఎంపి ఎ.ఎ.రహీం కోరారు. మాల్దీవుల్లోని బ్యాంక్ శాఖలు ఇటీవల విధించిన ఆంక్షల కారణంగా, మాల్దీవుల్లో నివసిస్తున్న చాలా మంది భారతీయులు ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఎస్‌బిఐ చైర్మన్‌కి రాసిన లేఖలో పేర్కొన్నారు. నెలవారీ ఎంవిఆర్ (మాల్దీవియన్ రూఫీ)- ఐఎన్ఆర్ (భారతీయ రూపాయి) చెల్లింపుల పరిమితి తాత్కాలికంగా ప్రతి ఖాతాదారునికి 150డాలర్లు (సుమారు ఎంవిఆర్ 2313)కి తగ్గించాయని, ఈ ఏడాది అక్టోబర్ 25 నుండి అమల్లోకి రానుందని తెలిపారు. ఇవి కాకుండా మాల్దీవుల వెలుపల ఎంవిఆర్ కార్డులతో ఎటిఎం విత్‌డ్రాలు, ఇసిఒఎం/పిఒఎస్ లావాదేవీలు నిలిపివేయబడ్డాయని పేర్కొన్నారు. ఈ చర్య భారత్‌లో తమ కుటుంబాలను పోషించేందుకు క్రమం తప్పకుండా చెల్లింపులు చేసే భారతీయ కార్మికులు మరియు నిపుణులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తుందని అన్నారు.

# ఇండియా కూటమిలో చీలికలు? 10 స్థానాల్లో విపక్ష పార్టీల ఢీ- ఆర్‌జేడీ, కాంగ్రెస్, సీపీఐ, అమీతుమీ!

నివాస్ న్యూస్ ప్రతినిధి

బిహార్, బిహార్ ఎన్నికల సంగ్రామం అనూహ్య మలుపు తీసుకుంది. విపక్ష ఇండియా (మహా ఘట్బంధన్) కూటమిలో చీలిక ఏర్పడింది. రాష్ట్రంలోని 243 అసెంబ్లీ సీట్లను పంచుకునే అంశంలో కూటమిలోని పార్టీలు ఏకాభిప్రాయాన్ని సాధించలేకపోయాయి. పర్యవసానంగా 10 సీట్లలో విపక్ష పార్టీలు కూటమి ఐక్యతను పక్కనపెట్టి, తమకు ఇష్టమైన అభ్యర్థులను రంగంలోకి దింపాయి. నాలుగు చోట్ల లాలూ ప్రసాద్ యాదవ్ రాజకీయ పార్టీ ఆర్‌జేడీని మిత్రపక్షం కాంగ్రెస్ ఢీకొంటోంది. మరో నాలుగు చోట్ల మిత్రపక్షం సీపీఐకి పోటీగా కాంగ్రెస్ అభ్యర్థులను బరిలోకి దింపింది. ఇంకో రెండు చోట్ల ఆర్‌జేడీతో మిత్రపక్షం వీఐపీ తలపడుతోంది. తొలివిడత పోలింగ్ జరగనున్న 121 స్థానాల్లో నామినేషన్ల ఉపసంహరణ గడువు సోమవారం (అక్టోబరు 20)తో ముగియనుంది. రాబోయే 24 గంటల్లో ఏం జరగబోతోంది ? విపక్ష కూటమిలోని పార్టీలు 10 సీట్లలో పరస్పర పోటీకి రెడీ అవుతాయా ? సయోధ్య కుదుర్చుకొని కూటమి తరఫున ఉమ్మడి అభ్యర్థులను నిర్ణయిస్తాయా ? రాజకీయంగా సున్నితమైన ఈ సీట్లలో ఏం జరగబోతోంది ? ఈ కథనంలో తెలుసుకుందాం.

అంతర్గత పోరు : 10 స్థానాల్లో 'విపక్ష' అభ్యర్థుల ఢీ

1.కహల్గావ్‌లో కలహం :బిహార్‌లోని కహల్గావ్ అసెంబ్లీ స్థానంలో రజనీష్ యాదవ్‌ను ఆర్‌జేడీ బరిలోకి దింపింది. కాంగ్రెస్ నుంచి ప్రవీణ్ కుశ్వాహ నామినేషన్ వేశారు.

2. లాల్‌గంజ్‌లో జంగ్ :లాల్‌గంజ్ అసెంబ్లీ సీటులో మున్నా శుక్లా కుమార్తె శివానీ శుక్లాకు ఆర్జేడీ టికెట్ ఇచ్చింది. ఆమెపై కాంగ్రెస్‌కు చెందిన ఆదిత్య కుమార్ రాజా నామినేషన్ వేశారు.

3. వైశాలిలో సమరం :వైశాలి స్థానంలో అజయ్ కుష్వాహాకు ఆర్‌జేడీ టికెట్ ఇచ్చింది. కాంగ్రెస్ నుంచి సంజీవ్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు.

4. వార్సలిగంజ్‌లో హోరాహోరీ :నవాడా జిల్లాలోని వార్సలిగంజ్ స్థానంలో కాంగ్రెస్ నేత మంతన్ సింగ్ నామినేషన్ వేశారు. ఆర్‌జేడీ నుంచి అనితా దేవి బరిలోకి దిగారు.

5. బచ్వారాలో వార్ :బెగుసరాయ్‌లోని బచ్వారా స్థానంలో సీపీఐ నేత అవధేష్ రాయ్ నామినేషన్ వేశారు. కాంగ్రెస్ నుంచి బిహార్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివ ప్రకాష్ అలియాస్ గరీబ్ దాస్ బరిలోకి దిగారు.

6. రాజ పకడ్ :వైశాలి జిల్లాలోని రాజ పకడ్రా అసెంబ్లీ సీటులో కాంగ్రెస్, సీపీఐ తలపడుతున్నాయి. సీపీఐ నేత




మోహిత్ పాశ్వాన్ నామినేషన్ వేశారు. కాంగ్రెస్ పార్టీ టికెట్‌ను ప్రతిమా దాస్ దక్కించుకున్నారు. ప్రతిమా దాస్ ప్రస్తుతం అక్కడి నుంచి ఎమ్మెల్యేగా ఉన్నారు.

7. రోసెరా :సమస్తిపూర్‌లోని రోసెరా రిజర్వుడ్ అసెంబ్లీ సీటులో సీపీఐ అభ్యర్థి లక్ష్మణ్ పాశ్వాన్ నామినేషన్ వేశారు. కాంగ్రెస్ నేత బీకే రవి సైతం బరిలోకి దిగారు.

8. బిహార్ షరీఫ్ :బిహార్ షరీఫ్ అసెంబ్లీ స్తానంలోనూ కాంగ్రెస్, సీపీఐ తలపడుతున్నాయి. ఇక్కడి నుంచి సీపీఐ నేత శివకుమార్ యాదవ్ నామినేషన్ వేశారు. కాంగ్రెస్‌కు చెందిన ఉమర్ ఖాన్ సైతం బరిలోకి దిగారు.

9. గౌడ బౌరం :వీఐపీ పార్టీ అధినేత ముఖేష్ సాహ్నీ తన తమ్ముడు సంతోష్ సాహ్నీని దర్భంగ జిల్లా గౌడ బౌరం స్థానంలో బరిలోకి దింపారు. ఆర్‌జేడీ ఇక్కడి నుంచి అఫ్జల్ అలీని పోటీ చేయిస్తోంది. అఫ్జల్ అలీ తన నామినేషన్‌ను విత్‌డ్రా చేసుకున్నట్లు ప్రచారం జరిగింది. అయితే ఈ ప్రచారాన్ని ఆయన ఖండించారు.

10. తారాపూర్ :తారాపూర్ అసెంబ్లీ స్థానంలో ఆర్‌జేడీ నుంచి అరుణ్ షా పోటీ చేస్తున్నారు. వీఐపీ పార్టీ నుంచి సకల్దేవ్ బింద్ బరిలోకి దిగారు. ఇక్కడి నుంచి అధికార ఎన్‌డీఏ కూటమి తరఫున డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి పోటీ చేస్తున్నారు.

మాటల్లోనే ఐక్యత, బరిలో చీలిక

విపక్ష ఇండియా కూటమిలో ఏర్పడిన చీలికను చూపుతున్న ఈ 10 అసెంబ్లీ స్థానాలు రాజకీయంగా సున్నితమైనవి. రాబోయే 24 గంటల్లోగా వీటి విషయంలో ఆర్‌జేడీ, కాంగ్రెస్, వీఐపీ, సీపీఐలు ఏం చేస్తాయి? అనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఆయా చోట్ల ఉమ్మడి అభ్యర్థులను నిర్ణయించి, 2024 లోక్‌సభ ఎన్నికల తరహాలో ఐక్యతను చాటుకుంటాయా? పరస్పర పోటీకి, ఫ్రెండ్లీ కాంపిటీషన్ అనే ముసుగును తొడిగి వదిలేస్తాయా ? అనేది వేచిచూడాలి. తాము ఐక్యంగానే ఉన్నామని కాంగ్రెస్, ఆర్‌జేడీ చెబుతున్నప్పటికీ, తాజా పరిణామాలు ఇండియా కూటమిలో ఏర్పడిన చీలికను అద్దం పడుతున్నాయి.

అధికారిక ప్రకటనలు లేకుండానే నామినేషన్లు

ఓ వైపు అధికార ఎన్‌డీఏ కూటమి సీట్ల సర్దుబాటులో సక్సెస్ అయింది. ఆరు పార్టీలతో కూడిన విపక్ష ఇండియా కూటమిలో మాత్రం ఇందుకు భిన్నమైన పరిస్థితి ఉంది. ఇప్పటివరకు సీట్ల పంపకాలపై ఇండియా కూటమి నుంచి అధికారిక ప్రకటన ఏదీ వెలువడలేదు.

ఎటువంటి ప్రకటన లేకుండానే, తొలి విడత పోలింగ్ జరిగే 121 స్థానాల్లో 125 మంది అభ్యర్థులను విపక్ష కూటమి పార్టీలు బరిలోకి దింపడం గమనార్హం. ఇండియా కూటమిలోని పార్టీలవారీగా చూస్తే, 72 సీట్లలో ఆర్‌జేడీ, 24 సీట్లలో కాంగ్రెస్, సీపీఐఎంఎల్ 14 సీట్లలో, వీఐపీ 6 సీట్లలో, ఐఐపీ 2 సీట్లలో అభ్యర్థులను నిలబెట్టాయి.

రాహుల్, తేజస్వి సమావేశం రద్దు- 130 సీట్లలో ఆర్‌జేడీ పోటీ

ఇండియా కూటమికి పెద్దదిక్కు ఆర్‌జేడీ పార్టీ. 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఆర్‌జేడీ అత్యధికంగా 75 అసెంబ్లీ సీట్లను గెలుచుకుంది. ఇంత కీలకమైన ఆర్‌జేడీ అభ్యర్థుల జాబితాను రిలీజ్ చేయకుండా, నేరుగా వారితో నామినేషన్లు వేయించింది. కూటమిలోని పార్టీల నడుమ లోపించిన సమన్వయానికి ఈ అంశం నిలువెత్తు నిదర్శనం. బిహార్‌లోని మొత్తం 243 సీట్లలో రెండు విడతల్లో పోలింగ్ జరగనుంది. రెండో విడత పోలింగ్ జరగనున్న మిగతా స్థానాల్లోనూ వీలైనన్ని ఎక్కువ చోట్ల అభ్యర్థులను ఆర్‌జేడీ బరిలోకి దింపనుంది. రాష్ట్రంలోని దాదాపు 130 సీట్లలో అభ్యర్థులకు ఆర్‌జేడీ ఇప్పటికే సింబల్స్‌ను పంపిణీ చేసినట్లు తెలుస్తోంది.

2029 ఎన్నికల కోసం కాంగ్రెస్ ప్రిపరేషన్ ?

ఆర్‌జేడీ అగ్రనేత తేజస్వి యాదవ్, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మధ్య గ్యాప్ పెరిగినందు వల్లే ఇలాంటి పరిణామాలు జరుగుతున్నాయని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

# పండుగ పూట గుడ్‌న్యూస్.. రూ.1,500 కోట్ల ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్ విడుదలకు నిర్ణయం.. ఇకపై..

నివాస్ న్యూస్ ప్రతినిధి అమరావతి, దీపావళి వేళ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరో తీపి కబురు అందించారు. పరిశ్రమలకు మద్దతుగా, వ్యాపారాలకు ఏపీని గమ్యస్థానంగా నిలిపేందుకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని తెలిపారు. పరిశ్రమలకు ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్ విడుదలకు నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. తొలి విడతగా రూ.1,500 కోట్ల పారిశ్రామిక రాయితీల విడుదలకు ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ ప్రగతిలో భాగస్వాములైన పారిశ్రామికవేత్తలకు అండగా నిలవాలన్న లక్ష్యంతో చంద్రబాబు నాయుడు ఈ నిర్ణయం



తీసుకున్నారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో చిన్న, మధ్య తరహా వ్యాపారులకు భారీ ఊరట దక్కనుంది. పేదలకు సంక్షేమ పథకాలు, పెట్టుబడులతో ఉద్యోగ అవకాశాలు, ప్రభుత్వ ఉద్యోగులకు ఆర్థిక చెల్లింపులు, వ్యాపారస్తులకు ప్రోత్సాహకాలు అందిస్తూ ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా నిలుస్తోందని కూటమి నేతలు అంటున్నారు.

# ఢిల్లీలో పడిపోతున్న ఎయిర్ క్వాలిటీ..

ఢిల్లీ :నివాస్ న్యూస్ ప్రతినిధి దీపావళికి ముందు దేశ రాజధాని ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ పడిపోతుంది. ఐదు రోజులు గా గాలి నాణ్యత క్షీణిస్తోంది. వికాస్‌పురి ప్రాంతంలో ఎయిర్ క్వాలిటీ 238గా నమోదైంది. దీంతో వికాస్‌పురి ప్రజలు ఇళ్లు వదిలి బయటకు రాని పరిస్థితి ఏర్పడింది. అలాగే అక్షరధామ్ ప్రాంతంలో వాయు నాణ్యత 426గా నమోదుఅయ్యింది. ఈ సీజన్‌లో నగరంలో ఇదే అత్యధిక కాలుష్య స్థాయి అని సీపీసీబీ వెల్లడించింది. ఆనంద్ విహార్ ప్రాంతం 418 ఏక్యూఐతో తర్వాతి స్థానంలో ఉంది. పెరుగుతున్న కాలుష్య స్థాయులను అరికట్టడానికి ఇండియా గేట్ వద్ద వాటర్ స్ప్రింక్లర్లను మోహరించినట్లు కాలుష్య




నియంత్రణ బోర్డు అధికారులు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం ఈ ప్రాంతంలో వాయు నాణ్యత 269గా నమోదైనట్లు తెలిపారు. రాజధానిలోని 38 వాయు పర్యవేక్షణ కేంద్రాలలో తొమ్మిది ఇప్పటికే అత్యంత పేలవమైన కేటగిరిలోకి వచ్చినట్లు తెలిపారు.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మారుమూల ప్రాంతంలో ఉన్న కోయగట్టు పాఠశాలలినివాస్ న్యూస్ ప్రచురించినలి వార్త పై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మండల విద్యాకాధికారుల గ్రూప్ లో స్పందించారు..ధన్యవాదాలుCEO & MD గార్లకు

హేమ శ్రీ రిపోర్టర్ భద్రాది కొత్తగూడెం జిల్లా

గతంలో కూడా కొత్తగూడెం విచ్చేసిన విద్యా శాఖ డైరెక్టర్ విజయ లక్ష్మీ గారు కూడా. అదేవిధంగా లక్ష్మీ దేవి పల్లి మండల లోతువాగు పంచాయతీ రోడ్డు నిర్మాణం, ఇల్లందు క్రాస్ రోడ్ బషెల్టర్..

ఇవన్నీ నివాస్ న్యూస్ ఘనత..విజయం.. 'ప్రతి వార్త ప్రజా ల కోసమే'

# 57 మంది కి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన కావలి ఎమ్మెల్యే..




కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి వివిధ వ్యాధులపై చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కావలి నియోజకవర్గం లోని 696 మంది కి ఇప్పటి వరకు రూ. 6,17,48,841 కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఇచ్చామని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చెప్పారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో 57 మంది లబ్ధిదారులకు రూ. 37,22,710 చెక్కులు అందజేశారు. రాష్ట్రంలోనే సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీలో కావలి ప్రథమన్నారు. వైద్యానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తున్నారు. మొత్తం 1000 అప్లికేషన్లు వచ్చాయని వాటిలో ఇప్పటివరకు 696 మందికి ఇచ్చామన్నారు. మిగిలిన వారికి కూడా త్వరలోనే అందజేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆశీస్సులతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి కావలి నియోజకవర్గంలోని అభివృద్ధి ని పరుగులు పెట్టిస్తున్నారు.రాష్ట్రం లోటు బడ్జెట్ లో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలు కంటే ఎక్కువ పథకాలు ఇస్తున్నారన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీలో ప్రథమ స్థానంలో ఉందన్నారు..

# పెనుగొండ వాస్తవ్యులకు ఆర్థిక సాయం



పశ్చిమగోదావరి జిల్లా: పెనుగొండ నివాస్ న్యూస్ ప్రతినిధి పెనుగొండ: స్థానిక వాస్తవ్యులు ఎలుబోలు సత్యనారాయణ కంటి ఆపరేషన్ కోసం పెనుగొండ మండల మానవత సభ్యులు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమం మండల మానవత సంఘం ఆధ్వర్యంలో సక్రమంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కొమ్ముల రామకృష్ణ, జిల్లా సభ్యులు కర్రీ నరేందర్ రెడ్డి టీవీ. కె. రంగారెడ్డి (దొరబాబు), కన్వీనర్ డాక్టర్ నల్లిమిల్లి విజయరాజు, వైస్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్, యలమర్తి నరసింహారావు, జాయింట్ సెక్రటరీ పలివెల శ్రీను, వసంత్, సతీష్ తదితరులు పాల్గొని సత్యనారాయణ కి మద్దతు పలికారు.అధ్యక్షుడు కొమ్ముల రామకృష్ణ మాట్లాడుతూ వారికి త్వరితఆరోగ్యంసాధించాలనిఆకాంక్షుకున్నారు. "మన సమాజంలో ఇలాంటి మానవతా కార్యక్రమాలు ఇంకా ఎక్కువగా జరిగి, ప్రజలకు ఆదరణ లభించాలని కోరుకున్నాం" అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా సభ్యులు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వం వచ్చాక పల్లెల్లో సమగ్రాభివృద్ధి.

## పెదపళ్ళ, పినపళ్ళ గ్రామాల్లో రూ.1.07 కోట్ల నిధుల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు. 17మంది మహిళలకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ.



ఆలమూరు నివాస్ న్యూస్ ప్రతినిధి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పల్లెలు అభివృద్ధితో కలకల్లాడుతున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. గ్రామాభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని గాంధీజీ చెప్పిన మాటను ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తుందన్నారు. ఆదివారం ఆలమూరు మండలం పెదపళ్ళ, పినపళ్ళ గ్రామాల్లో రూ. 1.07 కోట్ల రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ తో కలసి ఆయన ప్రారంభించారు. ముందుగా మండల పరిషత్ నిధులు రూ. 10 లక్షలతో నిర్మించిన పినపళ్ళలో సీసీ రహదారిని ప్రారంభించారు. అనంతరం పెదపళ్ళలో రూ. 35లక్షల మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు, రూ. 5లక్షల గ్రామపంచాయతీ నిధులతో నిర్మించిన గ్రామ సచివాలయం నూతన భవనాన్ని ప్రారంభించారు.

మండల పరిషత్ నిధులు రూ. 5 లక్షలతో గ్రావెల్ తో లెవిలింగ్ చేసిన పంచాయితీ గ్రౌండ్, సంత మార్కెట్ స్థలాన్ని ప్రారంభించారు. అనంతరం రూ. 15లక్షల మండల పరిషత్తు నిధులతో పెదపళ్ళ నుండి పినపళ్ళ వరకూ నిర్మించిన లింక్ గ్రావెల్ రోడ్డును ప్రారంభించారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా రూ. 17లక్షలతో నిర్మించిన పల్లె పండగా సి.సి రోడ్లు ప్రారంభించారు. ఎస్సీ ఏరియాలో రూ. 10లక్షల సర్వ శిక్ష అభియాన్ నిధులతో నిర్మించిన మండల ప్రాథమిక పరిషత్ పాఠశాల ప్రహారీని ప్రారంభించారు.పంచాయతీ నిధులు రూ. 5లక్షలతో ఓసీ, బీసీ ఏరియాలో నిర్మించిన సి.సి డ్రైన్ ను ప్రారంభించారు. మండల పరిషత్ నిధులు రూ. 5లక్షలతో మహిళా మండలి వీధిలో అండర్ గ్రౌండ్ సి.సి. డ్రైన్ ను ప్రారంభించారు. 17మంది మహిళలకు ఇండ్ల స్థలాల పట్టాలను అందజేశారు.

# 9 బాణాసంచా దుకాణాలకు అనుమతి ఎస్సై నరేష్.




ఆలమూరు నివాస్ న్యూస్ ప్రతినిధి మండల పరిధిలో 9 బాణాసంచా దుకాణాలకు అనుమతులు ఇచ్చినట్లు స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై జి.నరేష్ ఆదివారం విలేకరులకు తెలిపారు. ఇందులో కొత్తూరు సెంటర్లో 4, దుకాణాలు ఆలమూరులో 1, చొప్పెల్లలో 1, చెముడు లంకలో 2, మడికిలో 1 గా మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. అనుమతులు పొందిన వ్యాపారులు తమ దుకాణాలను గ్రామ శివారున బహిరంగ ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని సూచించినట్లు ఆయన తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# పాత రెడ్డిపాలెంలో వైసీపీ కోటి సంతకాల సేకరణ



నివాస్ న్యూస్ ప్రతినిధి మాజీ సీఎం వైఎస్ జగన్, పొన్నూరు సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ఆదేశాల మేరకు చేబ్రోలు మండలం పరిధిలోని పాతరెడ్డిపాలెంలో ఆదివారం ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు వ్యతిరేకంగా 'కోటి సంతకాల' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రైవేట్ మెడికల్ కాలేజీలతో పేద ప్రజల ఆరోగ్యానికి, పేద విద్యార్థుల వైద్య విద్యకు తీవ్ర నష్టం కలుగుతుందని వైసీపీ పాతరెడ్డిపాలెం గ్రామ ఇంచార్జ్ కొల్లి శేషిరెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఎన్ మనోజ్, హరికృష్ణ, సుశీల్ రావు,అప్పిరెడ్డి,వైసీపీ శ్రేణులు ప్రజలు పాల్గొన్నారు

# గీతమ్స్ హైస్కూల్లో ముందస్తు దీపావళి వేడుకలు.







వినుకొండ నివాస్ న్యూస్ ప్రతినిధి వినుకొండ :- పట్టణంలోని నరసరావుపేట రోడ్డులో ఉన్నటువంటి గీతమ్స్ హైస్కూల్లో దీపావళి ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి హాజరై విద్యార్థినీ విద్యార్థులకు దీపావళి పండుగ యొక్క ప్రాముఖ్యత ను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ హిందూ మతంలో అత్యంత ముఖ్యమైన పండుగల్లో దీపావళి ఒకటి. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా బాణసంచా కాల్చి దీపావళి వేడుకలను జరుపుకుంటారన్నారు. దీపావళి వేడుకలు ధనత్రయోదశితో ప్రారంభమవుతాయి. ఈ రోజున భక్తులు లక్ష్మీదేవిని, కుబేరుడిని పూజించి సంపద, శ్రేయస్సు కోసం ప్రార్థిస్తారు. ముఖ్యంగా, బంగారం, వెండి నాణేలు, ఆభరణాలు లేదా కొత్త గృహోపకరణాలను కొనుగోలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ రోజు కొత్త వస్తువులు కొంటే అదృష్టం కలుగుతుందని నమ్ముతారని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు , విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# గీతమ్స్ స్కూల్ నందు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ దీవస్ కార్యక్రమం





వినుకొండ నివాస్ న్యూస్ ప్రతినిధి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు మరియు పల్నాడు జిల్లా కలెక్టర్/జిల్లా మెజిస్ట్రేట్ డా.కృతిక శుక్ల ఐఏఎస్ ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ డా. షేక్ దస్తగిరి సూచనలతో మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో "స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ దీవస్" అక్టోబర్ నెల 3 వ శనివారం థీమ్ " స్వచ్ఛమైన గాలి " ఆరోగ్యమైన జీవనం కార్యక్రమాన్ని పట్టణంలోని గీతమ్స్ స్కూల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షకీలా దస్తగిరి మాట్లాడుతూ గాలి కాలుష్యం తగ్గించడానికి విరివిగామొక్కలు నాటడం మన బాధ్యతనీ, ప్రజా రవాణా వాహనాలు వాడటం, సోలార్ విద్యుత్ ఉపయోగించడం, వంటి ప్రయత్నాలు చేయాలని తెలిపారు. తదుపరి శానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ పర్యావరణ పరిరక్షణ, వక్తిగత – పరిసరాల పరిశుభ్రత పాటించడం,హ్యాండ్ వాష్,సామాజిక పరిశుభ్రత,బహిరంగ మల మూత్ర విసర్జన నివారణ, సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వాడటం వల్ల కలిగే అనర్థాలు,చెత్తను వెరుచేయడం వల్ల కలిగే లాభాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. చివరిగా విద్యార్థులతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించి, మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో గీతమ్స్ స్కూల్ డైరక్టర్ ఎం.కోటిరెడ్డి, ప్రిన్సిపల్ టి. కృష్ణ వేణి ,ఉపాధ్యాయులు, విద్యార్థులు, సచివాలయ సిబ్బంది, సానిటరీ మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఫస్ట్ వార్డ్ స్కూల్ నందు పఠాన్ గౌస్ మొహిద్దీన్ ఖాన్ అధ్యక్షతన న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు





వినుకొండ నివాస్ న్యూస్ ప్రతినిధి జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ న్యూఢిల్లీ వారి ఆదేశాలతో, ఆంధ్రప్రదేశ్ లీగల్ సర్వీస్ అథారిటీ అమరావతి వారి సూచనలతో గుంటూరు జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ వారి సూచనలతో వినుకొండ పట్టణంలోనే జిల్లా పరిషత్ బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఫస్ట్ వార్డ్ నందు న్యాయ విజ్ఞాన సదస్సు బార్ అసోసియేషన్ సెక్రటరీ పఠాన్ గౌస్ మొహిద్దిన్ ఖాన్ అధ్యక్షతన న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించినారు. ఈ సదస్సులో " ప్రొవిజన్స్ ఆఫ్ ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా 2002 " అనే అంశం మీద న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి జాతీయ జెండా ను ఎలా ఉపయోగించాలో ఎలా డిస్మాండల్ చేయాలో న్యాయమూర్తి ఎం మహతి వివరించారు. భారత పౌరులుగా జాతీయ పతాకాన్ని గౌరవించడం మన కర్తవ్యం. ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా 2002 ప్రకారం, జాతీయ జెండాను గౌరవప్రదంగా దించే మరియు పారవేయడానికి కొన్ని నిబంధనలు ఉన్నాయి అవి చిరిగిన, నలిగిన లేదా పాతబడిన జెండాను బహిరంగ ప్రదేశంలో నిర్లక్ష్యంగా పారవేయకూడదు. సమగ్రత దెబ్బతిన్న జెండాను గౌరవంగా, గోప్యంగా పారవేయాలి.దీనిని కాల్చివేయడం లేదా మట్టిలో పాతిపెట్టడం వంటి మార్గాలను అనుసరించవచ్చు అని న్యాయమూర్తి ఎం మహతి తెలియజేశారు అలాగే జెండాను నిటారుగా ఉంచి, ఆకుపచ్చ మరియు కాషాయ రంగు పట్టీలను మధ్యలోకి మడవాలి, తద్వారా అశోక చక్రం మరియు తెలుపు పట్టీ మాత్రమే కనిపిస్తాయి. తర్వాత, తెలుపు పట్టీతో పాటు అశోక చక్రాన్ని మధ్యలోకి మడవాలి, తద్వారా మొత్తం జెండా త్రిభుజాకారంలో మడిచి ఉంటుంది. మడతపెట్టిన జెండాను ఒక చెక్క పెట్టెలో భద్రంగా ఉంచాలి అని న్యాయమూర్తి ఎం మహతి తెలియజేశారు. అలాగే విద్యార్థులు బాగా చదువుకొని మంచి క్రమశిక్షణ అలవర్చుకొని ఉన్నత శిఖరాలకు చేరాలని న్యాయమూర్తి ఎం మహతి తెలియజేశారు. ఆళ్ల మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ జెండాను ఎగరవేసేటప్పుడు నేలపై పడ వేయకూడదని నీటిపై తేలియాడ కూడదని, జాతీయ జెండాను దుస్తులకు కుట్టించుకోవద్దని, జాతీయ జెండాను అలంకరణ కోసం ఉపయోగించకూడదని, జాతీయ పథకాన్ని ఏ వస్తువు మీద కప్పు వద్దని, జాతీయ జెండా ఎగురవేసినప్పుడు కాషాయ రంగు పైన ఉండాలని, జాతీయ పతాకం పై ఎలాంటి ప్రకటన రాయకూడదనీ తెలియజేశారు. ఐనాల నాగ పద్మ మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలో వివరించారు. అందరూ చట్టాల్ని గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ పఠాన్ గౌస్ మొహిద్దిన్ ఖాన్, ట్రెజరర్ వరగాని శివ శంకర బాబు,ఆళ్ల మహేశ్వర్ రెడ్డి, ఐనాల నాగపద్మ, జెడ్ పి హెచ్ గర్ల్స్ స్కూల్ ప్రిన్సిపాల్ బి శైలజ కుమారి, కళాశాల సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు, పోలీసులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# జనార్ధన స్వామికి గరుడ సేవ అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్త జనం





ఆలమూరు నివాస్ న్యూస్ ప్రతినిధి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరులో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత నవ జనార్ధన స్వామి కి శనివారం గరుడ సేవ నిర్వహించారు. గరుడ వాహనంపై స్వామివారిని ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి గ్రామోత్సవం జరిపించారు. ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు ఆధ్వర్యంలో గరుడసేవకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ముందుగా స్వామివారికి ఆలయ అర్చక స్వాములు ఖండవల్లి ప్రభాకరాచార్యులు,అంగర భగవాన్ లు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని గరుడ వాహనంపై ఉంచి ఊరేగింపు నిర్వహించారు. గరుడ వాహనానికి ముందుగా జనార్ధన స్వామి, అయ్యప్ప స్వామి మహిళా భక్తమండలి ఆధ్వర్యంలో స్వామి వారి భక్తి గీతాలు అనుగుణంగా కోలాట నృత్య ప్రదర్శన విశేషంగా ఆకట్టుకున్నాయి.గరుడ వాహనంపై స్వామివారిని ఆలమూరు పురవీధులలో నిర్వహించిన గ్రామోత్సవంలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు వంటిపల్లి పాపారావు వంటిపల్లి కాశీ విశ్వనాథం ఈదల నల్ల బాబు,వంటిపల్లి సతీష్ కుమార్, నెక్కంటి మధు,చిన్నం సుబ్బలక్ష్మి, అయినవిల్లి శ్రీనివాస్, కొప్పాడి జయరాజ్, భజన మండలి సభ్యులు కోలాటం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి యువనేత మాలేపాటి భానుచందర్ నాయుడు ఆకస్మికమృతి దిగ్భ్రాంతికి గురిచేసింది.

### ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర, ఉదయగిరి ఎమ్మెల్యే కాక ఉదయగిరి ఎమ్మెల్యే సురేష్




కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి సుదీర్ఘ భవిష్యత్తు ఉన్న భానుచందర్ ఇలా పిన్నవయసులో తనువు చాలించడం అత్యంత బాధాకరమని బీద రవిచంద్ర, శాసనమండలి సభ్యులు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమాలేపాటి భానుచందర్ మృతి తెలుగుదేశం పార్టీకే కాదు... వ్యక్తిగతంగా నాకూ తీరని లోటు. ప్రజలు,కార్యకర్తలు పట్ల ఆప్యాయత చూపే భానుచందర్ ఇక లేడన్న వార్తజీర్ణించుకోలేకపోతున్నాను.భానుచందర్ పవిత్ర ఆత్మకు శాంతివ్యక్తం చేశారు చేకూరాలని కోరుకుంటూ.... వారి కుటుంబసభ్యుల పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం వ్యక్తం చేశారు

## ఫుడ్ పాలిటిక్స్ రెస్టారంట్ అండ్ కేఫ్ ను ప్రారంభించిన కావలి ఎమ్మెల్యే



కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి కావలి పట్టణంలోని తుమ్మపెంట రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఫుడ్ పాలిటిక్స్ రెస్టారంట్ అండ్ కేఫ్ ను కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.. రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు రెస్టారెంట్ యాజమాన్యం ఘన స్వాగతం పలికింది..రుచికరమైన, నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందించి ఆధరాభిమానాలు చూరగొనాలని ఎమ్మెల్యే కోరారు. వ్యాపారం దినదినాభివృద్ధి జరగాలని ఎమ్మెల్యే కోరుకున్నారు..

## ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ కు సత్కారం.



భట్టిప్రోలు నివాస్ న్యూస్ ప్రతినిధి రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్గా నియమితులైన కొత్తపల్లి జవహర్ ను ఆదివారం గ్రేస్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ కైతేపల్లి షాలెం రాజు ఘనంగా సత్కరించారు. ఆదివారం గుంటూరులో ఎస్సీ కమిషన్ చైర్మన్ గా నియమితులైన కొత్తపల్లి జవహర్ కు అభినందన సభ జరిగింది.దళిత సంఘాల ఆధ్వర్యంలో జరిగిన అభినందన సభలో విశిష్ట అతిథిగా పాల్గొన్న గ్రేస్ ఫౌండేషన్ చైర్మన్ షాలెం రాజు జవహర్ ను పూలమాలలతో, దుశ్యాలువాతో ఘనంగా సత్కరించారు.ఎస్సీ సామాజిక వర్గాలకు సంస్థ న్యాయం జరుగుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.గతంలో మంత్రిగా పనిచేసిన విద్యావంతుడైన కొత్తపల్లి జవహర్ దళిత వర్గాల అభ్యున్నతి కోసం శక్తివంచన లేకుండా పనిచేశారని గుర్తు చేశారు.ఈ సందర్భంగా గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు జవహర్ ను ఘనంగా సత్కరించారు.

## భద్రాచలం ఆటో జేపీసీ ఆధ్వర్యంలో చెట్ల పొదలు తొలగింపు



నివాస్ న్యూస్ ప్రతినిధి భద్రాచలం నుంచి గుండాల కాలనీ కేవన్ పురం గొలగట్ట రహదారిచాలా ప్రమాదకరంగా మారింది దీనిని గమనించిన జేపీసీ ప్రెసిడెంట్ మర్మం శంకర్ ఆటో యూనియన్ సభ్యులతో రహదారికి ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించడం జరిగిందిఈ కార్యక్రమంలో జేపీసీ ప్రెసిడెంట్ మర్మం శంకర్, నాయకులు కాకాని సురేష్ ,రెడ్డి రాజు శ్రీను కృష్ణ,శివ,యూనియన్ సభ్యులు పాల్గొనడం జరిగింది

## స్నాక్ స్పాట్ ను ప్రారంభించిన కావలి ఎమ్మెల్యే



కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి కావలి పట్టణంలో రూపాయి మిద్దె సెంటర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన స్నాక్ స్పాట్ ఫుడ్ సెంటర్ ను కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.. రుచికరమైన, నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందించి ఆధరాభిమానాలు చూరగొనాలని ఎమ్మెల్యే కోరారు. వ్యాపారం దినదినాభివృద్ధి జరగాలని ఎమ్మెల్యే కోరుకున్నారు..

## నెల్లూరు జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు - ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



నెల్లూరు రూరల్ నివాస్ న్యూస్ ప్రతినిధి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ పర్వదినమైన దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆకాంక్షించారు సోమవారం దీపావళి సందర్భంగా జిల్లా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు దీపావళి పర్వదినం సందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కూటమి ప్రభుత్వానికి లక్ష్మీదేవి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అన్నారు ఈ పండుగ మన జీవితాల్లో విజయానికి, ఉల్లాసానికి ఉత్తేజానికి ప్రతీక చీకటి మీద వెలుగు చెలరేగే సంకేతంగా అనేక కొత్త ఆశలతో ఆయురారోగ్యంతో ఆనందంతో ప్రతి ఇంటిలో ఎల్లప్పుడూ సిరిసంపదలు నెలకొనాలని అన్నారు అష్ట లక్ష్ములు ప్రతి ఇంట్లో నెలవై అందరికి విజయాన్ని, ధైర్యాన్ని, స్థైర్యాన్ని, సంతోషాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు ఈ వేడుక నేపథ్యంలో పర్యావరణహితంగా అప్రమత్తతతో సురక్షితంగా టపాసులు కాల్చడం మన బాధ్యత అని, చిన్నారులు, వృద్ధులు మహిళలు అందరూ ఆనందంగా కలిసికట్టుగా దీపావళి జరుపుకోవాలని కోరారు

## మంగళగిరి అభివృద్ధి పనులు ప్రారంభోత్సవంలో కోటంరెడ్డి



నెల్లూరు రూరల్ నివాస్ న్యూస్ ప్రతినిధి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు నియోజకవర్గం లో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కి ఘన స్వాగతం మరియు బ్రహ్మరథం పట్టిన మంగళగిరి ప్రజలు మంగళగిరి నియోజకవర్గం మెల్లెంపూడి గ్రామంలో ఆంధ్ర ప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు గంధ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన నెల్లూరు రూరల్ ఎమెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవంవివరించారు చేసిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. మెల్లెంపూడి గ్రామంలో దాదాపు 10 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు వివిధ దశలలో కొనసాగుతున్నాయి. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వివరించారు నారా లోకేష్ మంత్రి అయినప్పటికి మంగళగిరి నియోజకవర్గాని కంటికి రెప్పలా చూసుకుంటున్నారు.కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఇంతటి మహోత్తర కార్యక్రమంలో నన్ను భాగస్వాములను చేసిన మంత్రివర్యులు యువనేత నార లోకేష్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు.కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

## ఉపాధ్యక్షులు ఎన్నికైనందుకు శుభాకాంక్షలు



నెల్లూరు రూరల్ (కోవూరు ) నివాస్ న్యూస్ ప్రతినిధి శ్రీ పొట్టి శ్రీరా ములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజ కవర్గం మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఆశీస్సులతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా లీగల్ సెల్ ఉ పాధ్యక్షులుగా నియమితులైన చేరుపాటి శ్రీనివాసులు రెడ్డి కి హార్దిక హార్దిక శుభా కాంక్షలు తెలియజేశారు మీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోవూరు నియోజకవర్గం కోవూరు మండలం ప్రజలు

## ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బురుగువాయి తండా వాసికి 57,787 రూపాయల ఆర్థిక భరోసా సాయం అందించిన

### ఎమ్మెల్యే మిర్యాల శిరీష భాస్కర్ కి ధన్యవాదాలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ లక్ష్మి పురం పంచాయతీ కమిటీ



ఎటపాక నివాస్ న్యూస్ ప్రతినిధి ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ బూరుగువాయి తండా గ్రామంలో జాటోత్ సురేష్ ప్రమాదవశాత్తు ప్రాణాపాయస్థితిలో ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేసుకోవడం జరిగింది చాలా ఖర్చుతో కూడిన వైద్యాన్ని అందించడం జరిగింది ఆర్థికంగా మా కుటుంబాన్ని ఆదుకోవాలని లక్ష్మీపురం. తెలుగుదేశం పార్టీ పంచాయతీ కమిటీని కోరగా కణితి మధు స్థానిక. ఎమ్మెల్యే గౌరవ మిరియాల శిరీష భాస్కర్ గారికి ఈ విషయాన్ని తెలియ జేస్తామని చెప్పడం జరిగింది అందులో భాగంగా ఈ విషయాన్ని ఎమ్మెల్యే గారిదృష్టికి తీసుకు వెళ్ళటవే వేను వెంటనే స్పందించి ఆ కుటుంబానికి ఆర్థికంగా సహాయం అందిస్తానని హామీ ఇచ్చి ఉ న్నారు అందులో భాగంగా వారి కుటుంబానికి 55,787 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించడం జరిగింది జాటోత్ సురేష్ వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ప్రమాదం జరిగిన తర్వాత తెలంగాణ రాష్ట్రం ఖమ్మం ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం తీసుకుంటున్న సమయంలో. తెలుగుదేశం పార్టీ లక్ష్మీపురం పంచాయతీ నాయకులు కనితి మధు ఆసుపత్రికి వచ్చి మా కుటుంబానికి ధైర్యాన్ని అందించి తెలుగుదేశం పార్టీ గౌరవ ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్ అండగా ఉంటారని ఆధైర్య పడవద్దు అని మాకు ధైర్యాన్ని అందించారు ఆసుపత్రిలో ఖర్చుల నిమిత్తం మా కుటుంబానికి హార్థిక భరోసాగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 55,787 రూపాయలు సహాయం అందించినందుకు గౌరవ ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి భాస్కర్ కి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడూ మా కుటుంబం రుణపడి ఉంటామని ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు,ఉండేటి రమేష్, కణితి మధు,ఉండేటి వెంకన్న, తేజావత్ బిక్షం. బోడ సీత ,గుగులోత్ రాము. బోడ లింగయ్య ,బాదావత్ స్వామి, గుగులోత్ శీను. తదితరులు పాల్గొన్నారు

## జాన కళ్యాణ్ ప్రీవెన్షన్ యూనిట్ ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన





అమలాపురం నివాస్ న్యూస్ ప్రతినిధి ,:రావులపాలెంమండలం లో జనకళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ ప్రివేన్షన్ యూనిట్ అమలాపురం వారి ఆదర్యంలోలిసంచార మొబైల్ ఐ ఇ సి, ఏల్ ఇ డి వ్యాన్ ద్వారా హెచ్ ఐ వి/ ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం రావులపాలెం అక్టోబర్ 19,డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండలంలో సంచార మొబైల్ ఐ ఇ సి, ఎల్ ఇ డి వ్యాన్ ద్వారా స్కూల్స్, కాలేజీ మరియు గ్రామప్రజలకు, హెచ్ ఐ / ఎయిడ్స్ పై అవగాహనా కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, డాక్టర్ బి ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ మరియు జనకళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ ప్రీవెన్షన్ యూనిట్ అమలాపురం వారి ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ ఐ ఈ సి క్యాంపెయిన్ లో భాగంగా ఎల్ ఇ డి వ్యాన్ తో ఆడియో ం వీడియో దృశ్య మధ్యమం తో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రావులపాలెం మండలం లోని వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ ఏరియా, రావులపాలెం ప్రభుత్వ బాలుర, బాలికల జిల్లా ప్రజా పరిషత్ హాజ్ స్కూల్స్ నందు మరియు సత్యసాయి డిగ్రీ కాలేజ్ మరియు రావులపాలెం బస్టాండ్ ఏరియా, రైతు బజార్ మరియు రావులపాలెం అరటికాయ మార్కెట్ ప్రాంతాల్లో మరియు స్కూల్స్ అండ్ కాలేజెస్ విద్యార్థులకు సంచార ప్రచార వాహనం దొర ఆడియోం వీడియో లతో ఎల్ ఇ డి వ్యాన్ తో హెచ్.ఐ.వి.ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం ను నిర్వహించడం జరిగింది . ఈ సంచార ప్రచార వ్యాన్ తో గ్రామ ప్రజలకు మరియు స్కూల్స్ %ం% కాలేజీస్ విద్యారిని విద్యార్థులకు హెచ్.ఐ.వి.ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది?, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి.ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి.ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలని హెచ్.ఐ.వి.ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి సుఖ వ్యాధులు ,చికిత్స గూర్చి, హెచ్.ఐ.వి.ఎయిడ్స్ ఏక్ట్ 2017ఏ ఆర్ టి మందులు, ఏపి ఎస్ ఏ సి ఎస్ యాప్ టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ ఆడియో వీడియో ప్రదర్శనలను చూపించటం జరిగింది అవగాహన ఈ కార్యక్రమంలో జల కళ్యాణ్ టీ ఐ ప్రాజెక్ట్ మేనేజర్, జి. శ్రీను విద్యార్థులకు అవగాహన నిత్వహించారు. ఈ కార్యక్రమం లో ఓ ఆర్ డబ్ల్యు ఎం వి. జ్యోతి, పీర్ ఎడ్యుకేటర్ శ్యాం మల, ఆయా కళాశాల యాజమాన్యం, ప్రధాన ఉపాధ్యాయులు మరియు ప్రజానీకం విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో కార్యక్రమం ను విక్షించటం జరిగింది..

## రైతులకు పోలీసువారి హెచ్చరిక దమ్ము ట్రాక్టర్లు రోడ్లపై తిరగరాదు ఎస్ఐ. సతీష్





నకరికల్లు నివాస్ న్యూస్ ప్రతినిధి పల్నాడు జిల్లా నకరికల్లు మండలంలోని అడ్డరోడ్ అభయ ఆంజనేయస్వామి గుడి దగ్గర నకరికల్లు ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ ఎవరూ కూడా హెల్మెట్ లేకుండా బైకులు నడపరాదు. మద్యం సేవించి వాహనాలను నడపరాదు. మైనర్ బాలులకు టూవీలర్స్ వాహనాలను ఎట్టి పరిస్థితిలో ఇవ్వరాదు. పొరపాటున ఏదైనా ప్రమాదం జరిగితే ఆ కుటుంబ పరిస్థితి ఏమిటో మనం అందరం చూస్తూనే ఉన్నామని తెలియజేశారు. ముఖ్యంగా రైతులకు హెచ్చరిక తెలియజేశారు

వ్యవసాయ పనులు చేసే దమ్ము ట్రాక్టర్లు తారు రోడ్ల మీద కి రాకుండా చూసుకోవాలని తెలియజేశారు తప్పని పరిస్థితిలో రోడ్డుపైకి వస్తే దానికి బెల్టు వేసుకొని రావాలని తెలియజేశారు. తన బృందంతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## గిరిజన మహిళకు సహాయం



నెల్లూరు రూరల్ (కోవూరు )నివాస్ న్యూస్ ప్రతినిధి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం కోవూరు మండలం కోవూరు చెరువు కట్ట సంగం లో నివాసం ఉంటున్న గిరిజన మహిళ శేషమ్మ ఇల్లు ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధమై సర్వస్వం కోల్పోయింది

ఈ విషయం స్థానికుల ద్వారా తెలుసుకున్న కోవూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు అత్తిపల్లి అనూప్ రెడ్డి మరియు నాయకులు సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధితురాలను పరామర్శించి అన్నివేళలా అండగా ఉంటామని తెలియజేసినారు

## లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం వికాస తరంగణి భద్రాచలం వారి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం



నివాస్ న్యూస్ ప్రతినిధి ఆదివారం నాడు ఉదయం 8:00 గంటలకు కొత్త కాలనీలో లయన్స్ క్లబ్ వికాస్ తరంగణి భద్రాచలం శాఖ వారు చేపట్టినటువంటి మెగా వైద్య శిబిరాన్ని శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు రావు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజన్ వ్యాధులతో ఇబ్బంది పడుతున్నటువంటి కొత్త కాలనీ అశోక్ నగర్ కాలనీ ప్రజలు ఈ శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు ఈ వైద్య శిబిరంలో డాక్టర్ పి రాజశేఖర్ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అక్కినేని లోకేష్ జనరల్ వైద్య నిపుణులు డాక్టర్ శ్రీక్రాంతి మహిళా వైద్య నిపుణులు డాక్టర్ తేజస్విని జనరల్ వైద్య నిపుణులు వైద్య శిబిరంలో పాల్గొని వారి సేవలను అందించారు కొత్త కాలనీ అశోక్ నగర్ కాలనీ ప్రజలు ఈ క్యాంపులో జనరల్ సమస్యల తో ఇతర వ్యాధులతో వారికి ఉన్న సమస్యలను ఈ డాక్టర్స్ దృష్టికి తీసుకొచ్చి ఉచిత మందులు మరియు సలహాలు సూచనలు పొందారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కమల రాజశేఖర్ కార్యదర్శి సిద్ధారెడ్డి వికాస తరంగణి అధ్యక్షులు వెంకటాచారి లయన్స్ క్లబ్ సభ్యులు మరియు వికాస తరంగణి సభ్యులు వారి సేవలను అందించారు

## ప్రతి కుటుంబంలో ఆనంద వెలుగులు నెలకొనాలి.. ప్రజలు దీపావళిని ఘనంగా నిర్వహించుకోవాలి..

### కావలి నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి..!



కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి రాష్ట్ర,జిల్లా మరియు కావలి నియోజకవర్గం ప్రజలందరికీ కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు, సీఎం చంద్రబాబు నాయుడు గారు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మంత్రి లోకేష్ గారి నాయకత్వంలో ఈ దీపావళి విజయానికి ప్రతీక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు..ప్రజలందరి జీవితాల్లో కష్టాల చీకట్లు తొలగిపోయి సంతోషాల వెలుగులు ప్రసరించాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి గారు తెలిపారు.టపాసుల వెలుగులతో, దీప కాంతుల జ్యోతులతో, సిరసంపద రాసులతో ఈ దీపావళి ప్రతి ఇంట సిరుల పంట కురిపించాలని కోరుకుంటున్నానన్నారు. అష్టలక్ష్ములు ప్రతి ఇంట్లో నెలవై సకల శుభాలను, ధైర్యాన్ని, స్థైర్యాన్ని, విజయాలను, సిరి సంపదలను, సుఖ సంతోషాలను ప్రసాదించాలని, తెలుగింటి లోగిళ్లన్నీ దీప కాంతులతో వెలుగులీనాలని, ఈ దీపావళి మీ జీవితంలో వెలుగులు నింపాలని, సరికొత్త వెలుగులతో ప్రజల జీవితాలు మరింత ప్రకాశించాలని ఆకాంక్షించారు.

## కాపవరం ఉండూరు రోడ్డు పనులు వేగవంతం



రామచంద్రపురం (కోనసీమ) :నివాస్ న్యూస్ ప్రతినిధి గత పది ఏళ్లు గా పాడైపోయి ఉన్నా వెల్ల , ఉండూరు, కాపవరం, మెయిన్ రోడ్డు కు ఎట్టకేలకు మోక్షం లభించింది. రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ ఈ రోడ్డుకు నిధులు మంజూరు చేయించారు. రూ 3 కోట్ల 50 లక్షలు తో ఈ రోడ్డు పనులు గత నెలలో ప్రారంభించారు. సుమారు తొమ్మిది కిలోమీటర్లు పొడవ ఉండే రోడ్డు పాడైపోయి ప్రమాదాలు చోటు చేసుకునేవి. ఈ రోడ్డు పనులు గత వారం రోజుల నుండి వేగవంతంగా జరుగుతున్నాయి. రోడ్డు పనులను రహదారి భవనాల శాఖ డివిజనల్ ఇంజనీర్ టీవీఎస్ సూర్యనారాయణ పర్యవేక్షిస్తున్నారు. సుమారు 50 శాతం పనులు పూర్తయ్యాయని త్వరలోనే రోడ్డు పనులు పూర్తవుతాయని ఈ సందర్భంగా డిజి సూర్యనారాయణ ప్రజాశక్తి వివరించారు. ఈ రోడ్డు పనులు పూర్తయి తే రామచంద్రపురం నుండి ఉండూరు వెళ్లే ప్రయాణికులకు సులువుగా ఉంటుందని అధికారులు వివరించారు.

## ఫ్యాన్సీ వస్తువుల పేరిట బాణాసంచా పార్సిల్

పార్వతీపురం టౌన్ :నివాస్ న్యూస్ ప్రతినిధి పార్వతీపురం ఆర్టిసి కాంప్లెక్స్ ప్రాంగణంలో గల కార్గో సర్వీస్ కౌంటర్ వద్ద బాణాసంచా పేలుడు సంభవించింది. ఈ సంఘటనలో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఫ్యాన్సీ వస్తువుల పేరిట విజయనగరం నుంచి పార్వతీపురానికి వచ్చిన బాక్సును బస్సు నుంచి కళాసీ తీసుకుని కార్గో సర్వీస్ సెంటర్ వద్ద దింపారు. దీంతో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి సర్వీస్ కౌంటర్ ముందు భాగంలో ఉన్న రేకులు, కిటికీ అద్దాలు చిధ్రమైయ్యాయి.

## ఉద్యోగుల సమస్యలు చర్చల ద్వారా పరిష్కారం



పులివెందుల నివాస్ న్యూస్ ప్రతినిధి ఉద్యోగుల శ్రేయస్ కోసం ప్రభుత్వం సానుకూలంగా ఉందని, చర్చల ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలలో ప్రస్తుతం ఒక డిఏని ఉద్యోగులకు ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించిందన్నారు. ఉద్యోగులకు గత ప్రభుత్వంలో రూ .35 వేల కోట్ల బకాయిలు చెల్లించలేదన్నారు. పోలీసులకు సరెండర్ లీవులు, ఆర్టిసి ఉద్యోగులకు ప్రమోషన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించిందన్నారు. పిఆర్సిపి కూడా ఉద్యోగుల అనుకున్న మేరకు ప్రకటించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులతో చర్చలు జరిగిన దాఖలాలు లేవు అన్నారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం సుముఖంగా ఉంది అన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16350 మందికి ఉద్యోగాలు పారదర్శకంగా నియమించడం జరిగిందన్నారు. 2004 తర్వాత ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్ విధానం చెల్లించడానికి సానుకూలంగా ఉందన్నారు. ఉద్యోగులకు హెల్త్ స్కీం సమస్యలు త్వరలో పరిష్కారం అవుతాయన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులతో ప్రభుత్వం చర్చలు జరుపుతూనే ఉంది అన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగులపై పెట్టిన 160 కేసులను ఎత్తివేయడం జరిగిందని మిగిలిన 120 కేసులు కూడా త్వరలో ఎత్తివేస్తామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరిగణలోనికి తీసుకొని సానుకూలంగా ఉద్యోగులు ప్రభుత్వానికి సహకరించాలన్నారు. స్వేచ్ఛ వాతావరణం సమస్యలను చెప్పుకోవడానికి హక్కును కల్పించిన ఘనత బాబుది అన్నారు. కొంతమంది ఉద్యోగులు ప్రభుత్వంపై బురద చల్లడానికి అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఇప్పటికైనా మానుకోకపోతే చర్యలు తప్పవు అన్నారు. కిందిస్థాయి ఉద్యోగులకు స్థాయిని పెంచడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు. ఉద్యోగుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న మేలుకు ధన్యవాదాలు తెలిపారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన పరిటాల సునీత, శ్రీరామ్



రాప్తాడు :నివాస్ న్యూస్ ప్రతినిధి రాప్తాడు నియోజకవర్గంలో వివిధ కారణాలతో మరణించిన టీడీపీ నేతల కుటుంబాలకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అండగా నిలిచారు. వారి కుటుంబాలకు ఆర్థిక సాయం చేశారు. ఆత్మకూరు మండలం వై.కొత్తపల్లికి గ్రామానికి చెందిన టీడీపీ ఎస్టీ సెల్ జిల్లా నాయకుడు గుజ్జల వెంకటేష్ నిన్నటి రోజు గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న సునీత, శ్రీరామ్ నేడు గ్రామంలోని వారి నివాసం వద్ద మండల నాయకులతో కలసి వెంకటేష్ భౌతిక కాయానికి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ జెండాతో పాటు.. పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. 50వేలు ఆర్థిక సాయం అందజేసి.. మీ కుటుంబానికి తాము, పార్టీ వ్యక్తిగతంగానే కాకుండా అన్నివిధాలుగా అండగా ఉంటామన్నారు. మరోవైపు పంపనూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పద్మావతి భర్త రామచంద్ర అనారోగ్యంతో మరణించారు. ఆదివారం సునీత, శ్రీరామ్ గ్రామంలోని వారి నివాసానికి మండల నాయకులతో కలసి వెళ్లి పద్మావతిని పరామర్శించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇవ్వడంతో పాటు 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఏ కష్టం వచ్చిన తమ దష్టికి తీసుకురావాలని..పార్టీకి మీరు అందించిన సేవల్ని మరువలేమన్నారు. పార్టీలో చాలా కీలకంగా ఉన్న నాయకులు మరణించడం చాలా బాధాకరమని.. వారికి అన్ని విధాలుగా పార్టీతో పాటు మేము అండగా ఉంటామని ఈ సందర్భంగా సునీత, శ్రీరామ్ తెలిపారు.

## గుండెపోటుతో ఎస్జిటి (యుటిఎఫ్) ఉపాధ్యాయుడు మృతి



మామిడికుదురు (కోనసీమ) :నివాస్ న్యూస్ ప్రతినిధి లూటుకుర్రు హైస్కూల్లో ఎస్జిటీగా విధులు నిర్వహిస్తున్న కాగితాలపల్లి నరసింహారావు (51) గుండెపోటుతో శనివారం రాత్రి మృతి చెందారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన మృతికి యుటిఎఫ్ మామిడికుదురు మండల శాఖ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. నరసింహారావు భౌతికకాయానికి డిఈఒ సలీం భాష, మండల విద్యాశాఖ అధికారులు లక్ష్మీనారాయణ, మోకా వెంకన్న బాబులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. యూటీఎఫ్ లో మండల ఆఫీస్ బేరర్ గా ,కుటుంబ సంక్షేమ పథకం బాధ్యులుగా, జిల్లా కౌన్సిలర్ గా వివిధ స్థాయిల్లో పని చేశారని, వారి సేవలు మరువలేనివని, ఉత్తమ ఉపాధ్యాయుడిగా పనిచేసి అనేకమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని, వారి సేవలు అపూర్వమని ప్రగాఢ సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. జిల్లా కుటుంబ సంక్షేమ పథకంలో సభ్యుడు కావున 3 లక్షల రూపాయలు వారి కుటుంబానికి త్వరలో అందజేయడం జరుగుతుందని తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో జిల్లా కోశాధికారి సిహెచ్ కేశవరావు, మండల అధ్యక్షులు జి నాగేంద్రప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి బి పెద్దిరాజు, గౌరవాధ్యక్షులు అరవ సుబ్రహ్మణ్యం, కె.అరుణ జ్యోతి, పి.కనకదుర్గారావు, కె.రామకుమార్, శ్రీనివాసరావు, సూరిబాబు, బి.రామకృష్ణ, తదితరులు పాల్గొని వారి సేవలకు అంజలి ఘటించారు.

## ఎరువుల భారం రైతులపై వద్దు

అమరావతి :నివాస్ న్యూస్ ప్రతినిధి కేంద్ర ప్రభుత్వం కాంప్లెక్స్ ఎరువులపై సబ్సిడీని కొనసాగించాలని, రైతులపై ఎరువుల భారం పడకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ప్రభుత్వం ఎరువులపై సబ్సిడీ కొనసాగించేందుకు నిరాకరించడంతో ఎరువుల కంపెనీలు ఆ మేరకు ధరలు పెంచి రైతులపై భారం వేసే దిశగా చర్యల తీసుకుంటున్నాయని సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.కృష్ణయ్య, కె.ప్రభాకర్ రెడ్డిలు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ క్రమంలో కాంప్లెక్స్ ఎరువులు 50 కేజీల బస్తాపై రూ.50 నుంచి 100 వరకూ అదనపు భారం రైతులపై పడనుందని తెలిపారు. ఎరువులపై ఉన్న 18 శాతం జీఎస్టీని 5 శాతానికి తగ్గించామని గొప్పగా ప్రకటించిందని చెప్పారు. పన్ను రాయితీ రైతులకు కాకుండా ఎరువుల కంపెనీలకు ప్రయోజనకరంగా మారుతుందన్నారు. ప్రస్తుత రబీ సీజన్ ప్రారంభమై రాబోయే రాష్ట్రంలోని రైతులపై ఎరువుల ధరల రూపంలో రూ.300 కోట్లు అదనపు భారం పడుతుందని వెల్లడించారు. అసలే గిట్టుబాటు ధరలు లేక, వ్యవసాయంలో పెట్టుబడులు పెరిగి అప్పుల పాలవుతున్న రైతాంగంపై ఎరువుల రూపంలో మరోక భారాన్ని కేంద్ర ప్రభుత్వం, ఎరువుల



కంపెనీలు కలసి వేయడాన్ని సంఘం తీవ్రంగా ఖండించింది.

ఎరువుల ధరల పెంపును ఉపసంహరించుకోవాలి

కేంద్ర ప్రభుత్వం ఎరువుల ధరల పెంపు నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఎపి కౌలు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. కార్పొరేట్ కంపెనీలకు రూ.లక్షల కోట్లు రాయితీలు, రుణాల రద్దు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి కనీస సబ్సిడీ ఇవ్వకపోవడాన్ని సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి వై.రాధాకృష్ణ, ఎం.హరిబాబులు ఆదివారం ఒక ప్రకటనలో ఖండించారు. కౌలు రైతులు, పేద రైతులపై మరింత భారం వేస్తూ కేంద్రం తీసుకున్న ఎరువుల ధరల పెంపు నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. వెబ్ ల్యాండ్ ఆధారంగా ఎరువుల పంపిణీ చేస్తామని సిఎం ప్రకటించారని, దీని వల్ల వస్తావ సాగుధారులైన కౌలు రైతులు కష్టాల పాలవుతారని పేర్కొన్నారు. కాంప్లెక్స్ ఎరువులపై 50 కేజీల బస్తాకు రూ.100 వరకూ ధర పెంచడం దారుణమన్నారు. ఎరువులపై 18 శాతం జీఎస్టీని 5 శాతానికి తగ్గించామని చెబుతుందని దీని వల్ల రైతులకు ఒరిగిందేమీ లేదన్నారు. పెంచిన ధరల వల్ల రైతాంగంపై రూ.300 కోట్లు భారం పడుతుందని తెలిపారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే ఇఫ్కో, క్రిభ్కో వంటి కంపెనీలను కూడా నియంత్రించకుండా ఎరువుల ధరలు పెంచేందుకు అనుమతిచ్చి రైతులను ఎరువుల వాడకం తగ్గించుకోమనడం వ్యవసాయం, రైతుల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.

## కార్తీక మాస మహోత్సవాలకు బిసి రాజారెడ్డికి ఆహ్వానం (ఎడివిటి)



బనగానపల్లె (నంద్యాల) నివాస్ న్యూస్ ప్రతినిధి మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 22వ తేదీ నుంచి నిర్వహించనున్న కార్తీక మాస మహోత్సవాలకు హాజరుకావాలని పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డిని ఆహ్వానించారు. ఆదివారం పట్టణంలోని బీసీ రాజారెడ్డి కార్యాలయంలో ఆలయ కార్య నిర్వహణాధికారి పాండురంగారెడ్డి , యాగంటి పల్లె ఉప సర్పంచ్ బండి మౌళేశ్వర్ రెడ్డి, ఆలయ అర్చకులు బిసి రాజారెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 22వ తేదీ నుంచి నవంబర్ 20వ తేదీ వరకు యాగంటి క్షేత్రంలో కార్తీకమాస మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 5వ తేదీన ప్రత్యేకంగా కార్తీక దీపోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నట్లు వివరించారు. ఉత్సవాల్లో పాల్గని ఉమామహేశ్వర స్వామి వార్లను దర్శించుకోవాలని బిసి రాజారెడ్డిని ఆలయాధికారులు ఆహ్వానించారు.

ఈ సందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ యాగంటి క్షేత్రానికి తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక , తమిళనాడు తదితర సుదూర ప్రాంతాల నుంచి శివభక్తులు వేలాదిగా వస్తారని వారు ఇబ్బందులు పడకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కార్తీక మాస మహౌత్సవాలకు సంబంధించిన ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆలయ వార్షిక ఆదాయం పెంచేందుకు కఅషి చేయడంతో పాటు లడ్డూ ప్రసాదంలో నాణ్యతను పెంచి భక్తులకు అందజేస్తున్నందుకు ఆలయ ఈవో పాండురంగా రెడ్డి , మౌళీశ్వర రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.

## బాణాసంచా వ్యాపారంపై వాన దెబ్బ



చల్లపల్లి :నివాస్ న్యూస్ ప్రతినిధి అవనిగడ్డ నియోజకవర్గం నాగాయలంక, అవనిగడ్డ, చల్లపల్లి, పలు గ్రామాలలో ఆదివారం తెల్లవారుజాము నుంచి ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురుస్తుంది. పలు ప్రాంతాల్లో పిడుగులు పడ్డాయి మరోవైపు ఆకాల వర్షంతో అవనిగడ్డ నియోజకవర్గం లో బాణసంచా విక్రయాలకు ఆటంకం ఏర్పడింది. సోమవారం దీపావళి కావడంతో వ్యాపారుంతా ఆదివారం సోమవారం ఎక్కువ విక్రయాలు జరుగుతాయని భావించి సరుకు అంతా దుకాణాల్లో ఉంచారు. రోడ్డుపక్కన పెట్టిన దుకాణాల్లో ఆకస్మికంగా వచ్చిన వర్షం తీవ్ర నష్టం చేకూర్చింది అని వ్యాపారులు వాపోతున్నారు గతంలో మాదిరిగా ఇప్పుడే పండగకు ముందే బాణసంచా కొనే పరిస్థితి లేదని పండగ ముందు రోజు సాయంత్రం, పండగ రోజు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వ్యాపారం అంతా జరుగుతుందని, ఈ సమయంలో వర్షం రావడం వల్ల తమకు తీవ్ర నష్టమేనని బాణసంచా వ్యాపారులు వాపోతున్నారు, చల్లపల్లిలో కుంభ వృష్టిగా వర్షం కురవడంతో వ్యాపారులు తమ సరుకు కాపాడుకోవడం కోసం హాహా కారాలు చేశారు. కొన్నిచోట్ల మాత్రం వ్యాపారులు హడావుడిగా టార్ఫాలిన్ పట్టాలు, గోతాలు కప్పి బాణసంచా తడవకుండా కాపాడుకున్నారు. అవనిగడ్డ నియోజకవర్గం పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుకాణాలకు బాగా ఇబ్బంది ఏర్పడింది. ఇదిలా ఉండగా దీపావళి బాణసంచా ధరలు భారీగా పెరిగాయి. ఒక్కొ ఇంటికి కనీసం రూ.వెయ్యి ఖర్చు చేసినా కనీస టపాసులు రావడంలేదని కొనుగోలు దారులు వాపోతున్నారు. దీంతో సామాన్యులు టపాసులు కొనుగోలు చేయలేని పరిస్థితి నెలకొంది. పిల్లల సరదా కోసం కొంత మంది కొనుగోలుకు ముందుకు వచ్చినా ధరల పెరుగుదలతో ఇబ్బంది ఎదుర్కొంటున్నారు.

# ప్రభుత్వ రంగాన్ని బలహీనపరచొద్దు



ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం) : నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రభుత్వరంగ సంస్థలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, దానికి మిత్రులుగా ఉన్న రాజకీయ పార్టీలు బలహీనపరిచే చర్యలను తక్షణమే విడనాడాలని సిపిఎం లోక్‌సభ పక్షనేత, దళిత్ శోషన్ ముక్తి మంచ్ (డిఎస్ఎంఎం) జాతీయ అధ్యక్షులు రాధాకృష్ణన్ డిమాండ్ చేశారు. ప్రైవేటు రంగంలోనూ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. సిఐటియు 18వ అఖిల భారత మహాసభ విశాఖలో డిసెంబరు 31 నుంచి 2026 జనవరి 4 వరకూ జరుగుతున్న నేపథ్యంలో సిఐటియు, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీల సంయుక్తాధ్వర్యాన 'ప్రభుత్వరంగం – సామాజిక న్యాయం' అనే అంశంపై విశాఖలోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో శనివారం సదస్సు నిర్వహించారు. సిఐటియు 18వ జాతీయ మహాసభ ఆహ్వాన సంఘం కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ దీనికి అధ్యక్షత వహించారు. సదస్సుకు ముఖ్యవక్తగా హాజరైన రాధాకృష్ణన్ మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థలు భారత ఆర్థిక వ్యవస్థకు జీవనాడిగా పనిచేశాయన్నారు. అవి బలంగా ఉండడం వల్లే దళితులు, గిరిజనులు, మైనార్టీలు, మహిళలు, వికలాంగులు, బడుగు, బలహీనవర్గాలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయని గుర్తుచేశారు. నవరత్నాలుగా ఉన్న పరిశ్రమలను కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా ధారాదత్తం చేయడానికి పాలకవర్గాలు 25 ఏళ్ల నుంచి కుట్రలు చేస్తూనే ఉన్నాయన్నారు. ప్రైవేట్‌రంగం ద్వారానే మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయన్న భ్రమలు నేడు తొలగిపోయాయని తెలిపారు. కేంద్రంలోని ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం తనకు నచ్చిన వారికి ప్రభుత్వరంగ సంస్థలను, సహజ వనరులను, దేశ సంపదను కట్టబెడుతోందని వివరించారు. ఉద్యమాలు జరుగుతున్న చోట, కేరళ ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం ఉన్న దగ్గర ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోగలుగుతున్నామన్నారు. ఆంధ్రాలో విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నూటికి నూరు శాతం అమ్మేస్తామని ప్రకటించిన నాటి నుంచీ ఇక్కడ ప్రజలు, కార్మిక సంఘాలు ఐక్యంగా ఉద్యమించడంతో నాలుగేళ్లుగా ప్రైవేటీకరణ చేయలేకపోయిందని తెలిపారు. నేడు ఎపి ప్రభుత్వం ఎన్‌డిఎ కూటమిలో ఉండడంతో మరింత దూకుడుగా వ్యవహరిస్తూ స్టీల్‌ప్లాంట్‌ను ముక్కలు ముక్కలుగా చేసే ప్రయత్నాలను సైతం కార్మికవర్గం అడ్డుకోవడాన్ని అభినందించారు. కార్పొరేట్ సంస్థలు లాభాలే పరమావధిగా వ్యవహరిస్తున్నాయన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను పాలకులు కాలరాస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని విమర్శించారు. వాటిని అడ్డుకునే విధంగా కార్మికవర్గంతో కలిసి బడుగు బలహీనవర్గాల ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

దళిత్ శోషన్ ముక్తి మంచ్ జాతీయ నాయకులు వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై న్యాయవాది రాకేష్ కిషోర్ దాడిని రాజ్యాంగంపై దాడిగా చూడాలన్నారు. విశాఖ, బెంగళూరు, హైదరాబాదు వంటి నగరాలు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మాత్రమే అభివృద్ధి జరిగాయని గుర్తు చేశారు. చంద్రబాబు తానే హైదరాబాద్‌ను అభివృద్ధి చేశానని చెబుతుంటారని, 2000 సంవత్సరానికి ముందే అక్కడ అనేక పరిశ్రమలు ఉన్నాయని వి.శ్రీనివాసరావు గుర్తుచేశారు. ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుకున్న వారు విదేశాల్లోని ప్రైవేట్ కంపెనీల్లో పనిచేస్తున్నారని, వారిని ప్రభుత్వం ఉపయోగించుకుని ఉంటే దేశ ప్రజలకు ఎంతో ఉపయోగం ఉండేదని తెలిపారు. దేశ సంపదను కార్పొరేట్లకు మోడీ సర్కారు కారుచౌకగా కట్టబెడుతోందన్నారు. జిఎస్‌టి తగ్గింపు పేరుతో జరుగుతున్న ప్రచారం, అసలు వాస్తవాలను ఆయన వివరించారు. కార్పొరేట్ కంపెనీలన్నీ దివాళా తీసినవేనని, కోట్ల రూపాయలు రుణం తీసుకొని ఎగ్గొడుతున్నాయని, విజయవంతంగా నడిచిన ఒక్క కార్పొరేట్ కంపెనీ కూడా లేదని అన్నారు. ప్రభుత్వ రంగం సమర్థతతో ఉండదని తప్పుడు ప్రచారం చేస్తూ పాలకులు కార్పొరేట్లకు అన్నింటినీ దోచిపెడుతున్నారన్నారు.

# జిఎస్‌టి తగ్గింపుతో అందరికి మేలు




ఏలూరు :నివాస్ న్యూస్ ప్రతినిధి జిఎస్‌టి 2.0తో ప్రజలు పొందే ఆర్థిక ప్రయోజనాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో కార్యక్రమాలు రూపొందించడం ఎంతో అభినందనీయమని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జెడ్‌పి చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు ఎంఎల్‌ఎ బడేటి చంటి అన్నారు. జిఎస్‌టి తగ్గింపుతో అన్ని తరగతులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. సూపర్ జిఎస్‌టి–సూపర్ సేవింగ్స్‌పై సేల్స్‌ట్యాక్స్, రవాణా శాఖ, జిల్లా పరిషత్ అధికారుల ఆధ్వర్యంలో శనివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జెడ్‌పి చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు ఎంఎల్‌ఎ బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం హెల్మెట్లు ధరించి ద్విచక్రవాహనాలు నడిపి ర్యాలీలో పాల్గొన్న వారిలో జోష్ నింపారు. ఈ సందర్భంగా పద్మశ్రీ మాట్లాడుతూ జిఎస్‌టి నూతన సంస్కరణలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యులకు ఎంతో మేలు చేశాయన్నారు. ఇటువంటి తరుణంలో ఇదెంతో గొప్ప నిర్ణయమని చెప్పారు. ఏలూరు ఎంఎల్‌ఎ బడేటి చంటి మాట్లాడుతూ పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజల కొనుగోలు సామర్థ్యాలను పెంచే లక్ష్యంతో జిఎస్‌టిలో పెనుమార్పులు తీసుకురావడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ మామిళ్లపల్లి పార్థసారధి, ఇడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, డిప్యూటీ మేయర్ వందనాల దుర్గాభవాని, రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ షేక్ కరీం, ఆర్‌టిఒ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకే క్రీడలు



కొత్తవలస :నివాస్ న్యూస్ ప్రతినిధి విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించేందుకే క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని స్పోర్ట్స్ మండల కన్వీనర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. మండలంలోని ప్రగతి వ్యాయామ కళాశాల ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్ర, శనివారం రెండు రోజులపాటు నిర్వహించిన క్రీడా ఎంపిక పోటీలు ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ఉన్న బాల బాలికలలో క్రీడా ప్రతిభను వెలికి తీసి జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జా తీయ స్థాయికి తీసుకువెళ్లే ఆలోచనతో ప్రభుత్వం పాఠశాల స్థాయిలో అండర్ 14, అండర్ 17 విభాగా లలో పోటీలు నిర్వహించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌జిఎన్ కుమార్, మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల పీడీలు, పిఇటిలు పాల్గొన్నారు. శృంగవరపుకోట: లక్కవరపుకోట మండల కేంద్రంలోని ఎపి మోడల్ స్కూల్లో శనివారం మండల స్థాయి బాలికల ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు రసవత్తరంగా నిర్వహించామని ఎంఇఒ జి. శ్రీనివాసరావు తెలిపారు. ఈ పోటీల్లో ఏడు పాఠశాలలుకు చెందిన 110 మంది బాలికలు పాల్గొని తలబడ్డారన్నారు. ఈ సందర్భంగా మండల కోఆర్డినేటర్ పోలుపర్తి వెంకట్రావు, క్రీడా ఆర్గనైజింగ్ కార్యదర్శిడాక్టర్‌పొట్నూరు శ్రీరాములు మాట్లాడుతూ కబడ్డీ, ఖోఖో,వాలీబాల్, బ్యాడ్మింటన్, చెస్, యోగ, అథ్లెటిక్స్ పోటీలు రసవత్తరంగా జరిగాయన్నారు.

# 'బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి'



గణపవరం : నివాస్ న్యూస్ ప్రతినిధి బాలికలు విద్యలోనే కాకుండా అన్ని రంగాల్లో ముందుండాలని గణపవరం ఎంపిడిఒ ఆర్.బేబిశ్రీలక్ష్మి అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం ముగింపు సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి శనివారం స్థానిక బాలికల హైస్కూల్లో బహుమతులు అందజేశారు. హైస్కూల్ హెచ్‌ఎం వీరవేణి, ఐసిడిఎస్ గణపవరం సూపర్ వైజర్ విజయలక్ష్మి పాల్గొన్నారు. నరసాపురం : అంతర్జాతీయ బాలిక దినోత్సవం వారోత్సవాల వేడుకలు వేములదీవి కాపులకోడప హైస్కూల్‌లో నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సిహెచ్.దుర్గాభవాని మాట్లాడారు. పోటీల్లో గెలిచిన విద్యార్థులకు సర్పంచి ఒడుగు ఏసు బాబు, వైస్ సర్పంచి, హెచ్‌ఎం వి.నాగేశ్వరావు బహుమతులు అందించారు.

# ఫ్లాప్ అవుతున్నా.. ఈ పాప స్టెప్పులకు కోట్లే!



2 నుంచి 4 నిమిషాల నిడివి ఉన్న ఈ సాంగ్స్ కోసం ఊర్వశీ గట్టిగానే వసూలు చేసింది. ఒకప్పటి మిస్ యూనివర్స్, బాలీవుడ్ ముద్దుగుమ్మ ఊర్వశీ రౌతేలా చేసిన సినిమాలు తక్కువే అయిన పాపులారిటీ మాత్రం చాలా ఎక్కువగా ఉంది. ఎక్కువగా కమర్షియల్ యాడ్స్, ఫోటోషూట్ లతో ఊర్వశీ దేశ వ్యాప్తంగా విశేషమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. అందుకే ఆమె కేవలం ఐటెం సాంగ్స్ మాత్రమే చేస్తోన్న హీరోయిన్ రేంజ్ లో రెమ్యునరేషన్ తీసుకుంటుంది. ఈ మధ్యకాలంలో టాలీవుడ్ లో కూడా ఊర్వశీ హాట్ ఫేవరేట్ గా మారిపోయింది. మెగాస్టార్ చిరంజీవి వాల్తేర్ వీరయ్యలో బాస్ పార్టీ సాంగ్ లో ఈ బ్యూటీ డాన్స్ చేసింది. ఆ సాంగ్ కోసం కోటికి పైగానే రెమ్యునరేషన్ ని ఊర్వశీ అందుకుందంట. తరువాత ఏజెంట్, పవన్ కళ్యాణ్ బ్రో, రామ్ పోతినేని స్కంద సినిమాలలో ఈ భామ ఐటెం సాంగ్స్ చేసింది. 2 నుంచి 4 నిమిషాల నిడివి ఉన్న ఈ సాంగ్స్ కోసం ఊర్వశీ గట్టిగానే వసూలు చేసింది. కోటి నుంచి రెండు కోట్ల మధ్యనే సినిమాకి ఆమె డిమాండ్ చేస్తోందని టాక్ వినిపిస్తోంది. అయిన కూడా టాలీవుడ్ దర్శక, నిర్మాతలు కచ్చితంగా తమ చిత్రాలలో ఐటెం సాంగ్స్ కి ఊర్వశీ అయితేనే బెటర్ అని అనుకుంటున్నారు. రెమ్యునరేషన్ ఎంతైనా చెల్లించి తీసుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. ఈ కారణంగా ఈ బ్యూటీకి పెద్ద సినిమాల్లో ఐటెం సాంగ్స్ ఆఫర్స్ ఎక్కువగా వస్తున్నాయి. హీరోయిన్స్ ఈ మధ్యకాలంలో ఐటెం సాంగ్స్ కి సిద్ధమైపోయారు.

# లక్షల్లో ఎగవేసారని శృంగార నటి లబోదిబో

హైదరాబాదీ అమ్మాయి కోటి కలలతో ముంబైలో అడుగుపెట్టింది. అక్కడ అనుకోని పరిస్థితులు ఎదురయ్యాయి. హైదరాబాదీ అమ్మాయి కోటి కలలతో ముంబైలో అడుగుపెట్టింది. అక్కడ అనుకోని పరిస్థితులు ఎదురయ్యాయి. గాడ్ ఫాదర్ లేని చోట నటిగా ఎదగాలంటే చాలా వేధింపులను ఎదుర్కోవాల్సి ఉంటుంది. బాలీవుడ్ లో తనకు అలాంటి పరిస్థితులు ఎదురయ్యాయని ఈ నటి గతంలో వెల్లడించింది. కానీ తప్పదు.. కాలగమనంలో చాలా రాజీపడాల్సి వచ్చిందని అంగీకరించింది. ప్రతిభతో కొన్నేళ్ల పాటు నటనలో కొనసాగి చివరికి శృంగార సినిమాల్లోను నటించాల్సిన వచ్చింది. నిజానికి అందం, ప్రతిభ కంటే ఇండస్ట్రీలో తన స్థాయిని, స్థానాన్ని నిర్దేశించే ఇంకా ఎన్నో విషయాలు ఉంటాయని ఈ నటి లైఫ్ నిరూపించింది. సీరియల్స్‌పై సమంత కామెడీ ప్రయోగం ప్రస్తుతం సోషల్ మీడియాల్లో తన గోడు వెల్లబోసుకుంటున్న ఈ బ్యూటీ పేరు షెర్లిన్ చోప్రా. అందరికీ సుపరిచితమైన నటి. టాలీవుడ్ బ్లాక్ బస్టర్ తనదైన అందం, నట ప్రతిభతో కట్టి పడేసిన



షెర్లిన్ ఆ తర్వాత కెరీర్ స్ట్రగుల్ నుంచి బయటపడేందుకు చాలా సాహసాలు చేసింది. ముఖ్యంగా హిందీ సినీపరిశ్రమలో రాణించాలనే తన కలను నెరవేర్చుకోలేకపోయింది. ఇటీవల ఈ బ్యూటీ శృంగార చిత్రాలకు పరిమితమైంది. అయితే షెర్లిన్ తనకు జరిగిన ఒకానొక మోసం గురించి బహిరంగంగా వెల్లడించింది. తనతో మూడు శృంగార చిత్రాలు తీసి చెల్లించాల్సిన 48లక్షల పారితోషికాన్ని చిత్రనిర్మాత ఎగవేసాడని షెర్లిన్ ఆరోపించింది. అమ్మాయిలతో డర్టీ పని చేయమని బలవంతం చేసి, చివరికి డబ్బు ఎగవేసారని, నైతికత టాటాల్ని చూసి నేర్చుకోవాలని షెర్లిన్ వ్యాఖ్యానించింది. డబ్బు అడిగినందుకు బెదిరించారని కూడా వాపోయింది. టాటాలు నిజాయితీగా వ్యాపారం చేస్తారు. కానీ ఇక్కడ నిర్మాతలు కళాకారులను బెదిరిస్తారని అంది. పూర్తిగా తన బకాయి వసూలు చేసే వరకూ సదరు నిర్మాతను వదిలిపెట్టేది లేదని కూడా షెర్లిన్ వార్నింగ్ ఇచ్చింది. చెల్లించకుండా ఎగ్గొట్టిన పెండింగ్ పేమెంట్ 48 లక్షలు ఎలా అయినా వసూలు చేస్తానని షెర్లిన్ శపథం చేసింది. తనకు దుర్గామాత ఆశీస్సులు ఉన్నాయని కూడా ఈ సందర్భంగా తెలిపింది.

# జలకాలాటలో ప్రియాంక చోప్రా



ఆ అందంను కాపాడుకునేందుకు ప్రియాంక చోప్రా రెగ్యులర్‌గా వర్కౌట్స్ చేస్తూ ఉంటుంది. అందులో భాగంగా స్విమ్మింగ్ చేస్తూ ఉంటుంది. గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా మరోసారి హైదరాబాద్ వచ్చింది. మహేష్ బాబు, రాజమౌళి సినిమా షూటింగ్ కోసం ఆ మధ్య హైదరాబాద్‌కి వచ్చిన ప్రియాంక చోప్రా మరోసారి షూటింగ్ కోసం హైదరాబాద్ వచ్చినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో స్విమ్మింగ్ పూల్‌లో దిగిన ఫోటోలను షేర్ చేసింది. ప్రియాంక చోప్రా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసిన ఈ ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ ప్రియాంక చోప్రా సొంతం అంటూ అభిమానులు అంటూ ఉంటారు. ఆ అందంను కాపాడుకునేందుకు ప్రియాంక చోప్రా రెగ్యులర్‌గా వర్కౌట్స్ చేస్తూ ఉంటుంది. అందులో భాగంగా స్విమ్మింగ్ చేస్తూ ఉంటుంది. సీరియల్స్‌పై సమంత కామెడీ ప్రయోగం తాజాగా హైదరాబాద్‌లో స్విమ్మింగ్ చేసిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఎల్లో బికినీ ధరించిన ప్రియాంక చోప్రా జలకన్య మాదిరిగా కనిపిస్తోందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ముద్దుగుమ్మ ప్రియాంక చోప్రా సోషల్ మీడియాలో అత్యధిక ఫాలోవర్స్ కలిగిన ఇండియన్ హీరోయిన్గా నిలిచిన విషయం తెల్సిందే. ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రియాంక చోప్రాకి 92.5 మిలియన్ ఫాలోవర్స్‌ను కలిగి ఉంది. ఈ స్థాయి ఫాలోవర్స్‌ను సొంతం చేసుకున్న ప్రియాంక చోప్రా అందుకు తగ్గట్లుగా రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడంతో పాటు, తన డైలీ రొటీన్‌ను సైతం షేర్ చేస్తూ ఉంటుంది.

నివాస్ న్యూస్



అన్వేషిజైన్ హాట్ ఇన్ బ్లాక్